


www.voodyam.com

Estd :1999

# వుదయం




మంగళవారం, నవంబర్ 11, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 268 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal



## ముగిసిన ఏపీ మంత్రివర్గ సమావేశం

# పలు కీలక అంశాలకు ఆమోదం

అమరావతి ,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీ.. మూడున్నర గంటలపాటు సాగింది. సుమారు 70 అజెండా అంశాలపై సమావేశంలో చర్చించారు. రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థ ఏర్పాటు, సంస్థలకు భూముల కేటాయింపుపై సీఆర్డీఏ తీసుకున్న నిర్ణయాలు, వివిధ పరిశ్రమల ఏర్పాటులో భూ కేటాయింపునకు రాయితీలు, రెవెన్యూ శాఖలో పోస్టుల భర్తీ తదితర కీలక అంశాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

అజెండాపై చర్చించిన తర్వాత వివిధ అంశాలపై మంత్రులతో సీఎం మాట్లాడారు. మొంథా తుపాను సమయంలో ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు తక్షణసాయం అందేలా చేశారని అభినందించారు. అధికారులతో సమన్వయంతోనే సహాయక చర్యలు వేగంగా అందాయని చెప్పారు. ఆర్టీజీఎస్ నుంచి నిరంతర పర్యవేక్షణతో ప్రాణ, ఆస్తినష్టం తగ్గించగలిగామన్నారు. సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలే వస్తాయని చెప్పారు. అందరూ కలిసి ఎలా కష్టపడి పనిచేశారో స్వయంగా చూశానంటూ మంత్రులను సీఎం అభినందించారు. పేదలందరికీ ఇళ్ల విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని సీఎం సూచించారు. నివాస స్థలం లేనివారి జాబితా రూపొందించి అందరికీ దక్కేలా చూడాలని చెప్పారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో చొరవ తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం తగదన్నారు. త్వరతగతిన సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందించాలని చెప్పారు.

# రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం

అమరావతి ,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ సమావేశమైంది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో.. సుమారు అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారుతోందన్నారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు. 5 వేల మంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు.



**క్యాబినెట్ నిర్ణయాలు**

విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం

విశాఖ జిల్లా కాపులుప్పాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం

తిరుపతి, ఓర్వకల్లులో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం

డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ఓర్వకల్లులో 50 ఎకరాల కేటాయింపు

నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపు

ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్‌కు 100 ఎకరాల కేటాయింపు

అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా లిమిటెడ్‌కు 150 ఎకరాల కేటాయింపు

కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్కు ఏర్పాటు

అనంతపురంలో టీఎంటీ బార్ ప్లాంట్‌కు 300 ఎకరాలకుపైగా కేటాయింపు

రాష్ట్రంలో డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం

ప్రతి మండలంలో 20–30 వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం

వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం

విశాఖలో ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం

విశాఖలో రియాల్టీ లిమిటెడ్ ఐటీ పార్కు ఏర్పాటుకు ఆమోదం

# జగన్ అందుకే అసెంబ్లీకి రావడం లేదు

## : అయ్యన్న పాత్రుడు

అనపర్తి రూరల్ ,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): గత వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. పూర్వకాలంలో రాక్షసుల బారి నుంచి రాజ్యాన్ని కాపాడుకునేందుకు, ప్రజలను రక్షించుకునేందుకు యాగాలు చేసేవారని, అలాంటి రాక్షస పాలన ఏపీలో గత వైకాపా కాలంలో వచ్చిందని దుయ్యబట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పెడపర్తిలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో 41 రోజుల పాటు నిర్వహిస్తున్న మహాకోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన, రుద్రయాగ, చండీయాగ, నవగ్రహ యాగాల్లో అయ్యన్న సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యన్న మీడియాతో మాట్లాడుతూ.. “కొంతమంది దుర్మార్గులు, రాజకీయాలకు అర్థం తెలియనివారు గత ప్రభుత్వంలో ప్రభువులయ్యారు. గత పాలకుడికి అధికారం తెలుసు తప్ప.. పరిపాలన తెలియదు. మూర?త్వంతో ప్రజలను ఇబ్బందులు పెట్టారు. రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని కాపాడారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో చిత్తశుద్ధిగా పని చేస్తుంటే వైకాపా నేతలు వక్రీకరిస్తున్నారు. జగన్ కేవలం ఓ ఎమ్మెల్యే మాత్రమే. సాధారణ ఎమ్మెల్యేకు ఇచ్చిన సమయమే జగన్‌కు ఇస్తాం. వచ్చి అసెంబ్లీలో మాట్లాడాలి. నా ఎదుట అసెంబ్లీలో ‘అధ్యక్షా’ అని



సంబోధిస్తూ మాట్లాడటం ఇష్టం లేకే జగన్ అసెంబ్లీకి రావడం లేదు. బయట మీడియా ముందు మాట్లాడటం కాదు.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. జగన్ తప్ప.. మిగతా 10 మంది ఎమ్మెల్యేలు జీతాలు తీసుకుంటున్నారు. కానీ, అసెంబ్లీకి రావడం లేదు” అని అయ్యన్నపాత్రుడు అన్నారు.

# కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఊహాగానాలు

### ఈ వార్తల వేళ సీఎం సిద్ధరామయ్య కు కాంగ్రెస్ అధిష్ఠానం షాక్

### త్వరలో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న సిద్ధరామయ్య..



బెంగళూర్ : కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తికావొస్తున్న నేపథ్యంలో నవంబర్ చివరి నాటికి సీఎం మార్పు ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

ఈ వార్తల వేళ సీఎం సిద్ధరామయ్య కు కాంగ్రెస్ అధిష్ఠానం షాక్ ఇచ్చింది. త్వరలో ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న సిద్ధరామయ్య.. అక్కడ పార్టీ సీనియర్ నేతలతో భేటీ అయ్యేందుకు సమయం కోరగా అందుకు అధిష్ఠానం నిరాకరించినట్లు తెలిసింది. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధరామయ్య ఈనెల 15న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులను కలిసేందుకు సమయం కోరగా.. కేంద్ర నాయకత్వం సమయం ఇవ్వడానికి నిరాకరించిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. భేటీ అవసరం లేదంటూ సిద్ధరామయ్యకు అధిష్ఠానం స్పష్టం చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. సిద్ధరామయ్య వర్గంలోని ఎమ్మెల్యే రాఘవేంద్ర హిట్నాల్.. ఎమ్మెల్యేలు, మంత్రులకు ఢిల్లీలో విందు ఏర్పాటు చేశారు. తన సోదరుడు, కొప్పల్ ఎంపీ రాజశేఖర్ హిట్నాల్ నివాసంలో జరిగిన ఈ సమావేశం బలప్రదర్శన కోసం ఏర్పాటు చేసిందిగా ప్రచారం జరుగుతోంది. ఇక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రస్తుతం ఢిల్లీలో పర్యటిస్తున్నారు. వారం వ్యవధిలో డీకే ఢిల్లీకి వెళ్లడం ఇది రెండోసారి. ‘ఓట్ చోరీ’ అంశం విషయంలో ఆయన రాజధానిలో పర్యటిస్తున్నట్లు తెలుస్తోంది.


# కల్తీ నెయ్యిని శ్రీవారి ప్రసాదానికి వాడి ఇంకా సమర్థించుకుంటారా?



అమరావతి ,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): ధనదాహంతో శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేస్తారా..? అని కోట్లాది మంది భక్తులు బాధపడ్డారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. వైకాపా హయాంలో తితిదే ఛైర్మన్లుగా పనిచేసిన జగన్మోహన్‌రెడ్డి కుటుంబసభ్యులు తిరుమల పవిత్రతను దెబ్బ తీసి మహాపాపానికి ఒడిగట్టారని ధ్వజమెత్తారు. ఈ కల్తీ వ్యవహారంపై సీబీఐ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు సిట్ విచారణ జరుగుతోందని గుర్తుచేశారు. సోమవారం మీడియాతో పట్టాభి మాట్లాడుతూ.. తితిదేలో గత ప్రభుత్వం చేసిన ఆరాచకాలపై మండిపడ్డారు. “వైకాపా హయాంలో పామాయిల్ పేరుతో తప్పుడు బిల్లులు సృష్టించి 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారు. వైవీ సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు భోలే బాబా కంపెనీ 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని సరఫరా చేసి రూ. 251 కోట్లు దోచుకుంది. రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని శ్రీవారి ప్రసాదానికి వాడి ఇంకా సమర్థించుకుంటారా? కల్తీ నెయ్యితో తిరుమల ప్రసాదాలను అపవిత్రం చేసి, పారదర్శకంగా ఉన్నామని చెప్పుకుంటారా? కల్తీ నెయ్యిలో సుబ్బారెడ్డి ప్రమేయం లేకపోతే.. భోలే బాబా డైరెక్టర్ పొమిల్ జైన్‌ను ఎందుకు కలిశారు?” అని పట్టాభి ప్రశ్నించారు.

# అమెరికాలో ముగింపు దిశగా సుదీర్ఘ షట్‌డౌన్..!

వాషింగ్టన్: అమెరికాలో నెలకొన్న ప్రభుత్వ షట్‌డౌన్ మేఘాలు వీడిపోనున్నాయి. దీనికి అనుకూలంగా నేడు ఆ దేశ సెనెట్ ఓటింగ్ జరిగింది. కొందరు డెమోక్రాట్లు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి ప్రభుత్వానికి నిధుల విడుదలకు సంబంధించిన బిల్లులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కాంగ్రెస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మొదలైన షట్‌డౌన్ ఆదివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం కలగడంతో ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి సెనెటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



ఈ సందర్భంగా షట్‌డౌన్ ముగించే దిశగా తొలిఅడుగు పడింది. ట్రంప్, రిపబ్లికన్లు ప్రతిపాదించిన ఓ డీల్‌కు కొందరు డెమోక్రాట్లు సానుకూలంగా స్పందించారు. చివరి నిమిషంలో టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ ఓటుతో తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి. సెనెట్‌లో రిపబ్లికన్ సభ్యుల సంఖ్య 53 కాగా.. డెమోక్రాట్ల సంఖ్య 45, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. అక్కడ బిల్లు ఆమోదం పొందాలంటే 60 ఓట్లు రావాలి. ఇప్పుడు కనీసం ఎనిమిది మంది డెమోక్రాట్లు మద్దతు ఇచ్చారు.

అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి అక్కడి ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. 2018–19 మధ్య దాదాపు 35 రోజులపాటు మూతపడగా.. అప్పటికి అదే సుదీర్ఘ షట్‌డౌన్. ట్రంప్ హయాంలో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం ఇది మూడోసారి. ఇప్పుడు తాజా షట్‌డౌన్‌కు తెరపడే దిశగా అడుగులు పడ్డాయి.

## దేవాలయాల్లో తొక్కిసలాటల నివారణకు ఏపీ ప్రభుత్వం చర్యలు

అమరావతి ,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): దేవాలయాల్లో తొక్కిసలాట ఘటనల నివారణపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. భవిష్యత్‌లో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షించి, నివారణ చర్యలు తీసుకునేందుకు ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. సభ్యులుగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లను నియమించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖను ప్రభుత్వం ఆదేశించింది. వైకాపా ప్రభుత్వ హయాంలో దేవాలయాలపై జరిగిన దాడులు, తీసుకున్న చర్యలు పర్యవేక్షించాలని ఉపసంఘాన్ని కోరింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అప్పులు చేయడం మానివేసి అభివృద్ధి చేయండి

## ఉప్పలపాటి యోబు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



జమ్మలమడుగు, నవంబర్ 10, (వృదయం ప్రతినిధి) మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు ఉమ్మడి ప్రభుత్వ సీఎంగా ఎన్నికైనటువంటి నారా చంద్రబాబు నాయుడుకి వైఎస్ఆర్సిపి పార్టీ తరఫునుండి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజల పక్షాన మీరు చెప్పుకోవడానికి మాత్రమే నేను సంపదను సృష్టిస్తాను నేను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాను ఆదర్శంగా నిలుపుతాను అని చెప్పి అబద్ధపు మాటలతో కూటమి ప్రభుత్వానికి సీఎం అయ్యారు. సీఎం అయ్యాక ఆంధ్రప్రదేశ్ నందు అభివృద్ధి మాట దేవుడెరుగు అప్పులలో మాత్రం భారతదేశంలోనే మొదటి స్థానాన్ని సంపాదించుకున్నారు. మీ విజన్ ఏమిటో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అంతా తెలిసిపోయింది, అప్పులు చేయడం తప్ప అభివృద్ధి చేయడం అనేది కుంటుపడింది ఇప్పటికే మన రాష్ట్ర యొక్క అప్పు మీకూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాల లోపలనే రెండు లక్షల 15 వేల కోట్ల రూపాయలు దాదాపుగా చేశారంటే ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేస్తున్నట్ల లేక అదోగతి పా లు చేస్తున్నట్లు ఉ oది నేడు. మీరు అభివృద్ధి చేయడం దేవుని కెరుక ఆంధ్రప్రదేశ్ ప్రజలను మాత్రం నిలువునా ముంచి వేస్తున్నారు ఇది ఏ మాత్రము మీకు మంచి పద్ధతి కాదు సార్ ఇప్పటికైనా మీరు కళ్ళు తెరిచి, ఆంధ్రప్రదేశ్ ను ఏ విధంగా అభివృద్ధి చేయాలో ఆలోచించండి విచ్చలవిడితనానికి అలవాటు పడి ప్రభుత్వములో విపరీతంగా ఖర్చులు పెడుతున్నారు ఆ ఖర్చులను ఆపండి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై కాన్సన్ట్రేషన్ చేయకుండా మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మీ పబ్లిసిటీ కోసం డైవర్ట్ రాజకీయాలను చేస్తున్నారు ఇది మీకు ఏమాత్రం మంచి పద్ధతి కాదు. 40 సంవత్సరాలకు పైగా రాజకీయ అనుభవం కలిగి ఉండి ఆంధ్రప్రదేశ్ను అప్పుల రాష్ట్రం కాకుండా చూడవలసినటువంటి నేడు కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా అప్పుల రాష్ట్రంగా భారతదేశంలోనే మొదటి స్థానాన్ని నిలబెట్టినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు నవ్వాలో ఏడువాలో దిక్కు తోచని పరిస్థితిలో నేడు ఉన్నారు. ఇప్పటికైనా ఆలోచించి భావితరాలను ఆంధ్రప్రదేశ్ ను దృష్టిలో పెట్టుకొని అప్పులు చేయడం మాని అభివృద్ధిపై మీరు దృష్టి మళ్లించవలనీ డిమాండ్ చేస్తున్నాము. మీరు ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లు అప్పులు చేయడం మాని వేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై సృష్టిస్తారన్నటువంటి సంపద సృష్టిపై మనసును లగ్నం చేయవలనీ చేసిన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చవలనీ ఒకసారి వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ తరఫున గుర్తు చేస్తున్నాను అని లేకుంటే భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ ను అప్పుల రాష్ట్రంగా నిలిపిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలబడిపోతారు అని ఒకటి ప్రకటనలో తెలిపారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ పై అదనపు డబ్బులు వసూలు చేస్తున్న హాస్పటల్ పై చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ వినతి
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.భాస్కర్

కర్నూలు నవంబర్ 10 వృదయం ప్రతినిధి :కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్య సేవలు కొనసాగిస్తున్న ప్రయివేటు హాస్పిటల్ లు ఉచితంగా వైద్యం అందించకుండా డబ్బులు వసూలకు పాల్పడుతున్న హాస్పటలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.భాస్కర్ కర్నూలు కలెక్టర్ కార్యాలయం వద్ద డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ. సిరికి ఎన్టీఆర్ వైద్య సేవలు కొనసాగిస్తూ పేషేంట్స్ వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కె భాస్కర్, నగర కార్యదర్శి వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ధనమే ధ్యేయంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజల నుండి రోగాలను ఆసరాగా తీసుకుని విచ్చలవిడిగా లక్షలాది రూపాయలను దండుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్ కిమ్స్, ఓమిని,కామినేని, అమీలియా మరియు ఇతర హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకవైపు ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ ప్రతిష్టాత్మకంగా పేదలకు ఉచిత వైద్యం అని ఆర్భాటంగా ప్రచారాలు చేసుకుంటే మరోవైపు రోగులకు మాయమాటలు చెప్పి భయందోళన గురిచేసి వేలకు వేలు అదనపు డబ్బులు పేరుతో రోజుకు కొన్ని లక్షలకు పైగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలనుంచి వసూలు చేస్తున్నారని అన్నారు. జిల్లా వైద్య అధికారులు ఏ ఒక హాస్పిటల్ పై చర్యలు తీసుకోలేనటువంటి దౌర్భాగ్య థౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. కావున తక్షణమే అదనపు డబ్బులు వసూలు చేయకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వసూలు చేస్తున్నటువంటి హాస్పిటల్ పర్మిషన్స్ ను సీజ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్, న్యూడెమోక్రసీ నాయకులు జోహాలాపురం రాజు, సాయి మురళి, సురేష్ నాయక్, తిరుపాలు మొదలైన వారు పాల్గొన్నారు.

# మరాతా సేవాసంగ్ ఆధ్వర్యంలో కార్తిక వనభోజన కార్యక్రమం....



కర్నూలు నవంబర్ 10 వృదయం ప్రతినిధి:కర్నూల్ నగరం దూపాడు సమీపంలో బెంగళూరు హైవే జాతీయ రహదారి పక్కన ఉన్న గోశాలలో బాలాజీ రావు అధ్యక్షతన మరాఠా సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రధాన కార్యదర్శి సిందే ప్రసాదరావు, ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ ఏవి నాగేంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలాజీ రావు మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా మారాట సేవా సంఘం ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం జరుపుతున్నామన్నారు కర్నూలులో హిందువులంతా ఐక్యంగా ఉండి సంతోషంగా జీవిస్తున్నారు అందువలన ఇలాంటి కార్యక్రమాలు చాలా సంతోషంగా జరుపుకుంటున్నారు వనభోజనం అనగా ప్రజలంతా ఒక చోటికి చేరి వంట వార్పు కార్యక్రమాలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు మంచి ఆటపాటలతో సరదాగా ఆ రోజును చాలా ప్రశాంతంగా గడిపేవారు కానీ రాను రాను అవి కులాలకు సంబంధించినవిగా జరుపుకుంటున్నారు మా ముఖ్య ఉద్దేశం సంవత్సరానికి ఒక్కసారి అయినా అందరూ కలసి వారి సమస్యలను చెప్పుకొని వాటిని పరిష్కరించుకోవాలన్నారు ఈ సందర్భంగా మరాఠా వీరుడు శివాజీని స్మృతించుకుంటూ ఈ వేడుకను జరుపుకుంటున్నామన్నారు ఇంతకుముందు మారాటవారు కర్నూలులో శివాజీ జయంతిని చాలా ఆర్భాటంగా జరిపేవారు కానీ ఇప్పుడు వారి బిజీ లైఫ్ వలన సరిగ్గా జరపడం లేదన్నారు కానీ వారు చేసిన పోరాటాలు వలన మనం వారిని మర్చిపోరాదు కావున ప్రజలు ఐక్యంగా ఉండి ఇలాంటి పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ప్రపంచంలో చాలా దేశాలు మట్టి కొట్టుకుపోతున్నాయి కానీ మన దేశం అభివృద్ధి పథంలో నడుస్తుంది కారణం మనం ఐక్యంగా ఉండటమే ఇంకొక విషయం మున్సిపాలిటీ వారు ఉల్చాల రోడ్డులో శివాజీ విగ్రహం కొరకు స్థలం ఇచ్చారు దాన్ని కూడా అభివృద్ధి చేస్తూ ఉన్నాం అంతేకాకుండా ముందు ముందు ప్రజలలో చైతన్యం తెచ్చి ఇలాంటి కార్యక్రమాలను విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వనభోజన కార్యక్రమం ను విజయవంతం చేశారు.

# నా బిడ్డను చంపి ఉరివేశారు తండ్రి ఆవేదన



కడప, నవంబర్ 10, (వృదయం ప్రతినిధి) కడప నగరంలోని చైతన్య పాఠశాలలో తన బిడ్డను చంపి ఉరివేశారు తండ్రి రవిశంకర్ రెడ్డి ఆవేదనను వ్యక్తపరిచారు. హాస్పిటల్ మార్చురీ దగ్గర ఆయన మాట్లాడుతూ మానసికంగా ఎంతో ధైర్యంగా ఉండే తన బిడ్డ సోమవారం శివమై కనిపించడం తమను కలచి వేస్తోందన్నారు. తమ బిడ్డ ఆత్మహత్య చేసుకునేంత పెద్దది అయితే కాదని పాఠశాలలోని ఏదో జరిగిందని అది బయటికి రావడం లేదని విద్యార్థిని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు

# ఘనంగా కార్తీక మూడవ సోమవారం పూజలు



ప్రొద్దుటూరు, నవంబర్ 10, (వృదయం ప్రతినిధి) పట్టణంలోని శివాలయాలలో సోమవారం కార్తీక మాస మూడవ సోమవారం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అగస్త్యేశ్వరాలయం, రామలింగేశ్వర స్వామి వారి ఆలయం, రాజీవ్ సర్కిల్ లోని పురాతన శివాలయం, బొల్లవరం శివాలయం, అమృతేశ్వరాలయం లో ఆలయ మూల విరాట్టు లైన శివ పార్వతులకు, సుబ్రమణ్య, విఘ్నేశ్వర స్వామి వారికి విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా మహిళలు విశేషంగా కార్తీక దీపాలు సమర్పించారు.

# నువ్వూరుపాడులో కోటి సంతకాల సేకరణ



ఆత్మకూరు రూరల్ నవంబరు 10 వృదయం ప్రతినిధి మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం ఆత్మకూరు మండలం నువ్వూరుపాడు గ్రామంలో నిర్వహించారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని, ప్రతి ఒక్కరూ మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ ప్రజాఉద్యమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు గడ్డం శ్రీనివాసులరెడ్డి, దొగ్గల భాస్కర్ రెడ్డి, కొండ్రెడ్డి కొండారెడ్డి, దేవరపాటి మాల్యాద్రి, సూరపురెడ్డి కృష్ణారెడ్డి, మూరంరెడ్డి వెంకట రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసులపైకి దూసుకువచ్చిన స్మగ్లర్లు

## వన్ టౌన్ సీఐ తిమ్మారెడ్డి



ప్రొద్దుటూరు, నవంబర్ 10, (వృదయం ప్రతినిధి) రేషన్ బియ్యం వాహనాన్ని ఆపే ప్రయత్నంలో పోలీసులపైకి దూసుకువచ్చిన స్మగ్లర్లు చివరకు పోలీసుల బుద్ధిచాతుర్యానికి దొరికిపోయారు. బరితెగించిన రేషన్ మాఫియా సభ్యులు పోలీసులను తప్పించుకునే ప్రయత్నంలో బొలెరో వాహనంతో ప్రమాదం సృష్టించే పరిస్థితి వచ్చింది.త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. చాకచక్యంగా వ్యవహరించిన వన్ టౌన్ పోలీసులు, వాహనం ఆపేసి, డ్రైవర్ సహా ముగ్గురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు.సుబ్బయ్య, సృజన్, జయన్న అనే ముగ్గురు స్మగ్లర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వాహనాన్ని అలాగే ఇరవై బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. ఈ నిబంధనల ఉల్లంఘన వెనుక ఉన్న మరిన్ని పెద్ద స్మగ్లర్లను కూడా పట్టుకుంటామని హెచ్చరిక జారీ చేస్తామని ప్రొద్దుటూరు వన్ టౌన్ సీఐ తిమ్మారెడ్డి తెలియజేశారు.

# నిర్మాణాన్ని అక్రమంగా తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్రందన



ఆకివీడు, నవంబర్ 10,(వృదయం ప్రతినిధి:) స్వంత స్థలం లో ఉన్న నిర్మాణాన్ని ధ్వంసం చేసిన వారిపై తీసుకోవాలంటూ ఆకివీడు మండలం దుంపగడప గ్రామానికి చెందిన పిన్నమరాజు సూర్యనారాయణ రాజు పిజిఆర్ఎస్ లో అధికారులకు ఫిర్యాదు చేశారు. దుంపగడప గ్రామానికి వెళ్లే సర్వేనెంబర్ 172/1డి లో తన సొంత స్థలంలో షెడ్ నిర్మాణం జరుగుచుండగా గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కావాలని నిర్మించిన నిర్మాణాన్ని, నిర్మాణ సామాగ్రిని పూర్తిగా ధ్వంసం చేయించారని, సంబంధిత వ్యక్తుల మీద వారికి సహకరించిన గ్రామ కార్యదర్శి పెద్దిరాజు పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మా పూర్వీకుల నుండి దుంపగడప గ్రామపంచాయతీ పరిధిలోని పి. పి రోడ్డుకు చేర్చి ఉన్నటువంటి (సర్వేనెంబర్ 172/1 డి) మా సొంత స్థలములో మేము నిర్మాణం చేసుకున్న బేస్మెంట్ మరియు పిల్లర్లను గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కక్షపూరితంగా పూర్తిగా ధ్వంసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేము షెడ్డు నిర్మాణము జరుపు టైములో ఆ వ్యక్తులు మాపై కక్షపూరితంగా పి. జి. ఆర్. ఎస్ నందు ఫిర్యాదు చేశారని దానిపై మండల సర్వే వారు మా స్థలమును కొలిచి సరిహద్దులు నిర్ధారణ చేసి సదరు నిర్మాణం మా సొంత స్థలంలోనే ఉన్నట్లు ధ్రువపత్రం కూడా ఇచ్చారని, అయినప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి పెద్దిరాజు, సదరు వ్యక్తులు కలిసి మేము గ్రామంలో లేని సమయం చూసి మా స్థలంలో మేము నిర్మించుచున్న నిర్మాణాన్ని మరియు సామగ్రిని పూర్తిగా ధ్వంసం చేశారని, అందుకుగాను సుమారు మాకు 6 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని, తగు నష్టాన్ని కారణమైన వ్యక్తులు చెల్లించాలని, అన్యాయంగా నా సొంత స్థలంలో నిర్మాణాన్ని తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని, మాకు తగు న్యాయం చేయాలని కోరుతూ ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం అర్జీ పెట్టడం జరిగిందని తెలిపారు.

# ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకి శిక్షణ వెంటనే ప్రారంభించాలి ఏఐవైఎఫ్



కర్నూలు నవంబర్ 10 వృదయం ప్రతినిధి: అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపుమేరకు 2022లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్ల అభ్యర్థులకి శిక్షణ తక్షణమే ప్రారంభించాలని ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ సిరి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ శ్రీరాములు, కె శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం హాయంలో రాష్ట్ర పోలీస్ శాఖ 2022 నవంబరులో 6100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి, పరీక్షలు, ఫిజికల్, మెయిన్స్, మెడికల్ ప్రక్రియలు పూర్తిచేసినప్పటికీ ఇప్పటివరకు శిక్షణ ప్రారంభించకపోవడం శోచనీయం అన్నారు ఎంపికైన 6,100 మంది అభ్యర్థులు అర్హత సాధించి నాలుగేళ్లు గడిచినా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా శిక్షణ నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఆలస్యం వల్ల యువత నిరుత్సాహానికి, ఆర్థిక%-%మానసిక ఇబ్బందులకు గురవుతోందని పేర్కొన్నారు ఈ సమస్య 6, 100 మంది అభ్యర్థులే కాకుండా వారి కుటుంబాల ఆవేదన కూడా ఉందన్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే వారికి శిక్షణను ప్రారంభించడంతోపాటు రాష్ట్రంలో పోలీస్ శాఖ లో ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బి నాగరాజు, నగరనాయకులు చంటి ఉషన్ తదితరులు పాల్గొన్నారు.

# దీనికి పూర్తి బాధ్యత మున్సిపల్ కమిషనర్ దే

## వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లో



ప్రొద్దుటూరు, నవంబర్ 10, (వృదయం ప్రతినిధి) మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. సోమవారం ఆయన స్థానిక వినాయకనగర్ సమీపంలోని దీక్షా శిబిరంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2025 ఎగ్జిబిషన్ గుత్తేదారు 1 కోటి 91 లక్షల రూపాయలకు పాడి జీఎస్టీతో కలిపి 2కోట్ల 25 లక్షల రూపాయలు చెల్లించాల్సి వుండగా ఇప్పటికీ దాదాపు 80 లక్షల బకాయిలు వున్నారని వివరించారు. కాగా గత కొన్ని సంవత్సరాలుగా ఎగ్జిబిషన్ గుత్తేదారులు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన డబ్బు బకాయిలు పెడుతున్న నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మిదేవి గుత్తేదారు పాట మొత్తం చెల్లించిన తర్వాతే వర్క్ ఆర్డర్ ఇవ్వాలని, మొత్తం చెల్లించలేని తరుణంలో చెల్లించని మొత్తానికి బ్యాంక్ గ్యారంటీ కానీ అందించాలని కౌన్సిల్ ద్వారా నిబంధనలు ఏర్పాటు చేశారని, దీనికి పూర్తి బాధ్యత మున్సిపల్ కమిషనర్ దే అని కూడా ఆ సమావేశంలో తీర్మానించారని గుర్తు చేశారు. కాగా గత నెల రోజుల నుండి వైసీపీ వారి పోరాట ఫలితంగా నేటికి దాదాపు 80 లక్షల బకాయికి వచ్చిందని తెలిపారు. తాము ఈ విషయంలో తాము హైకోర్టు ను ఆశ్రయిస్తే హైకోర్టు వారు ఈ బకాయిల వసూలు పూర్తి బాధ్యత కమిషనర్ దే అని స్పష్టం చేశారని వివరించారు. కాగా తాము గతంలో డీఎస్పీ పూతి భావనను ఈ దీక్ష కోసం మద్దతు కోరితే ఆమె గత శనివారం వరకే ఇచ్చారని, ప్రస్తుతం ఆమె వ్యక్తిగత కారణాల వలన సెలవులో వున్నారని, ఇంచార్జ్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి తాను ఇంచార్జ్ గా వున్న కాలంలో ఎటువంటి అనుమతులు ఇవ్వనని తెలపడంతో తాము మున్సిపల్ కార్యాలయం వద్ద కాకుండా ప్రవేట్ స్థలంలో ఈ దీక్ష నిర్వహిస్తున్నామని వివరించారు. తదుపరి దీక్ష అనుమతి, అసాంఘిక కార్యక్రమాలపై ఎస్పీని కలిసి విన్నవిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైసీపీ నాయకులు గోస మనోహర్, మాజీ జడ్పీ చైర్మన్ శారద,గుర్రం లావణ్య, మండల బిసి సెల్ ఉపాధ్యక్షులు జంగమయ్య, గజ్జుల కళావతి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలి



రైతునగరం: ప్రభుత్వం దివ్యాంగుల బ్యాగ్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని జిల్లా దివ్యాంగ సంఘం వికాస అధ్యక్షుడు దేవరాజు, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య డిమాండ్ చేశారు. నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం దివ్యాంగులు ధర్నా చేశారు. అనంతరం డీఆర్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు రూ.5 లక్షల వరకు ఉచిత రుణాలు ఇవ్వాలన్నారు. 85 శాతం పైగా వైకల్యం ఉండి మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇవ్వాలని కోరారు. 35 కేజీల ఉచిత బియ్యం కోసం అంత్యోదయ కార్డులు ఇవ్వాలన్నారు. ఉచిత బస్సు సౌకర్యం, స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు.



# ఢిల్లీ కాలుష్యంపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఆందోళన

న్యూఢిల్లీ: దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ జాంటీ రోడ్స్ ఢిల్లీ వాయి కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ట్వీట్ చేశారు. తన ట్వీట్ లో... ఢిల్లీ నుండి రాంచీ మార్గంలో ప్రయాణిస్తున్నానని పేర్కొన్నారు. ఢిల్లీలో ఎల్లప్పుడూ తక్కువ నాణ్యత కలిగిన గాలి ఉండటం తనను ఆందోళన పెట్టిస్తోందని చెప్పారు. సౌత్ గోవా దగ్గరలోని ఓ చిన్న మత్స్యకార గ్రామంలో నివసిస్తున్నందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని పేర్కొన్నారు. అంతేకాకుండా బీచ్ లో తన పిల్లలు ఫుట్ బాల్ ఆడుతున్న మరో ఫోటోను సైతం జాంటీ రోడ్స్ షేర్ చేశారు. ఈ విధంగా మా ఇంటివద్ద సూర్యాస్తమయం ఉంటుందని పేర్కొన్నారు. తన పిల్లలు ఫుట్ బాల్ ఆడుకుంటున్నారని, కానీ ఢిల్లీలో ఇళ్లకే పరిమితం అవ్వాలని చెబుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకున్న సంగతి తెలిసిందే. దీంతో ప్రభుత్వం ఎయిర్ ఎమర్జెన్సీ ప్రకటించింది. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ఆదేశించింది. ప్రస్తుతం అక్కడ సగటున ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 606 పాయింట్లు నమోదవ్వగా, కొన్ని ప్రాంతాల్లో అత్యధికంగా 900 పాయింట్లకు చేరుకుంది.

# ట్రంప్ సంచలన ప్రకటన.. ప్రతి అమెరికన్‌కు 2వేల డాలర్లు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దూకుడైన టారిఫ్ విధానాన్ని సమర్థించుకుంటూ సంచలన ప్రకటన చేశారు. తన ప్రభుత్వం టారిఫ్ పన్నుల ద్వారా వసూలు చేస్తున్న ఆదాయం నుంచి త్వరలోనే ప్రతి అమెరికన్‌కు కనీసం 2వేల డాలర్ల చొప్పున పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, అధిక ఆదాయం ఉన్న సంపన్నులకు ఈ పథకం వర్తించదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ ప్రకటన చేశారు. తన టారిఫ్ విధానాన్ని విమర్శిస్తున్న వారిపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "టారిఫ్‌లను వ్యతిరేకించేవాళ్లు మూర్ఖులు!" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. తన హయాంలోనే అమెరికా ప్రపంచంలోనే అత్యంత సంపన్న, గౌరవనీయమైన దేశంగా మారిందని, ద్రవ్యోల్బణం దాదాపు లేదని, స్టాక్ మార్కెట్ రికార్డు



స్థాయిలో ఉందని ఆయన చెప్పుకొచ్చారు. టారిఫ్ పన్నుల ద్వారా దేశానికి ట్రిలియన్ల కొద్దీ డాలర్ల ఆదాయం వస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిధులతో 37 ట్రిలియన్ డాలర్ల జాతీయ రుణాన్ని తగ్గించడం ప్రారంభిస్తామని తెలిపారు.

అదే సమయంలో ప్రజలకు డివిడెండ్ రూపంలో ఈ నగదును అందిస్తామని వివరించారు. అయితే, ఈ 2వేల డాలర్ల డివిడెండ్‌ను ప్రజలకు ఎలా పంపిణీ చేస్తారు? ఎప్పటి నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుంది? వంటి వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. గత ఆగస్టులో అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మాట్లాడుతూ.. టారిఫ్ ఆదాయాన్ని ప్రధానంగా 38.12 ట్రిలియన్ డాలర్ల జాతీయ రుణాన్ని చెల్లించేందుకే వినియోగిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. మరోవైపు దాదాపు అన్ని ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాల నుంచి దిగుమతులపై భారీ టారిఫ్‌లను విధించడం ద్వారా ట్రంప్ తన కార్యనిర్వాహక అధికారాలను అతిక్రమించారనే ఆరోపణలపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న తరుణంలో ఈ ప్రకటన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ న్యాయపరమైన సవాళ్లను ట్రంప్ తోసిపుచ్చారు. టారిఫ్‌లే తన బలమైన ఆర్థిక ఆయుధమని, ఈ విధానం అమెరికాను మరింత బలంగా, సంపన్నంగా, స్వతంత్రంగా మార్చిందని ఆయన పునరుద్ఘాటించారు.

# 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

పిల్లల ఆన్‌లైన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆస్ట్రేలియా ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 16 సంవత్సరాలలోపు వయసున్న పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడంపై నిషేధం విధిస్తున్నట్లు ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ కొత్త నిబంధన ఈ ఏడాది డిసెంబర్ 10వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు 'ఆన్‌లైన్ సేఫ్టీ అమెండ్‌మెంట్ (సోషల్ మీడియా మినిమమ్ ఏజ్) బిల్ 2024' పేరుతో ప్రభుత్వం ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం 16 ఏళ్లలోపు మైనర్లు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, స్నాప్‌చాట్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), యూట్యూబ్, రెడ్డిట్, కిక్ వంటి ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అకౌంట్లు తెరవడం లేదా వాటిని వినియోగించడం చట్టవిరుద్ధం అవుతుంది. ఆన్‌లైన్‌లో పిల్లలు ఎదుర్కొంటున్న ప్రమాదాల నుంచి వారిని రక్షించేందుకే ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ముఖ్యంగా సైబర్ బుల్లీయింగ్, హానికరమైన కంటెంట్ ప్రభావం, సోషల్ మీడియా అల్గారిథమ్‌ల వల్ల కలిగే వ్యసనం వంటి సమస్యల నుంచి పిల్లలను కాపాడటమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ వర్గాలు వివరించాయి. ఈ నిర్ణయం ద్వారా పిల్లలకు సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని అందించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# వైసీపీ నూతన కమిటీతో కార్యకర్తల్లో ఉత్సాహం

## కమిటీ వారికి హితోపదేశం చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



కావలి, నవంబరు 10, వుదయం ప్రతినిది కావలి వైసీపీలో నూతన కమిటీ ఏర్పాటుతో వారిలో ఉత్సాహం నింపుతున్న వైనం కనిపిస్తుంది. సోమవారం కావలి వైసీపీ కార్యాలయం నందు జరిగిన సమావేశం లో, కావలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు వైయస్సార్సీపీ కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి వైఎస్ఆర్సిపి పట్టణ నూతన కమిటీని ప్రకటించారు. సందర్భంగా వారందరినీ సభాముఖంగా వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు పరిచయం చేయడం జరిగింది. అదేవిధంగా నవంబర్ 12 వ తారీకున రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా జరిగే ర్యాలీ లో భాగంగా కావలి నియోజక వర్గం, కావలి నగరంలో సామాన్య ప్రజలు మరియు విద్యార్థులతో జరగబోయే ర్యాలీ గురించి ప్రస్తావించి తగు సూచనలు చేయడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి పట్టణ కమిటీ సభ్యులు, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని శాలువాలతో, పూలబొకేలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వైస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశాలమేరకు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి పట్టణ నూతన కమిటీ ఏర్పాటుచేయబడిన సందర్భంగా నూతన కమిటీ ప్రథమ సమావేశాన్ని నిర్వహించటం జరిగింది. అంతరం మాట్లాడుతూనూతన కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరు 2029 ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని మరియు ఇప్పుడు కష్టపడిన ప్రతీ ఒక్కరినీ పార్టీ గుర్తుపెట్టుకొని రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉంచుతుందని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని అందుకు మీరంతా కష్టపడి పని చేయాలని తగు సూచనలు, దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు వారికి ఇంతటి అవకాశాన్ని కల్పించిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని అధ్యంతం నడిపించిన పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి మరియు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు సురేష్, ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యా క్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న నూతన కమిటీ సభ్యులు మరియు వైస్సార్సీపీ నాయకులు, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, కనుమరులపూడి నారాయణ, కనపర్తి రాజశేఖర్, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, జడ్పిటిసి జంపని రాఘవులు, మాల్యాద్రి, కుందుర్తి బ్రదర్స్, అన్నపూర్ణ శీను, మహిళా నాయకులు నెల్లూరు సీతారావమ్మ, దామెర్ల నాగేశ్వరమ్మ, వెంగల్ శెట్టి కళ్యాణి, కార్యకర్తలు , వైస్సార్సీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కరించాలి.

కర్నూలు నవంబర్ 10 వుదయం ప్రతినిధి :మెడికల్ కళాశాల పిపిపి విధానాన్ని రద్దు చేయాలి.విద్యార్థులకు ఇచ్చిన హామీలకే పరిమితమా,అమలు చేసేది ఏమైనా ఉందా నారా లోకేష్?.పెండింగ్లో ఉన్న 6400 కోట్లు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి.ప్రభుత్వ వసతు గృహాలలో మౌలిక వసతులు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం. విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎన్డీఏ సర్కార్ వైఫల్యం.విద్యాశాఖ మంత్రి లేక విదేశాలు తిరిగే మంత్రివా నారా లోకేష్? రాయలసీమ, క్లస్టర్, ఉర్దూ యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు కేటాయించాలి.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.వలరాజు,నాసర్ జీ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 20 వ రోజు కర్నూలులో బస్సు జాత

రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.వలరాజు, బందెల నాసర్ జీ లు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి అనంతరం కలెక్టర్ కార్యాలయం సమీపంలో జిల్లా అధ్యక్షులు డి.సోమన్న అధ్యక్షతన,భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీ ఇచ్చి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం పైన మండిపడ్డారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే నెల రోజుల్లో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ ఆ హామీ దాదాపు ఒకటిన్నర సంవత్సరం ప్రభుత్వ పరిపాలన పూర్తవుతా ఉన్నా నేటికీ కేవలం హామీగానే మిగిలిపోయింది తప్ప అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో తుతు మంత్రంగా విడుదల చేసి అవి పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేసిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గగ్గోలు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత 100% మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైనటువంటి వసతులు లేక సరైనటువంటి ఆహారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హాస్టల్స్ లో విద్యార్థులకు సరిపడ గదులుగాని బాత్రూములు గాని లేవన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యను దూరం చేసే విధంగా వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 77 తీసుకుని వస్తే మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే వందరోజుల్లో రద్దు చేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ నేడు ఒకటిన్నర సంవత్సరం పూర్తవుతా ఉన్న జీవో నెంబర్ 77 రద్దు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో విద్యార్థులకు హాస్టల్లో మౌలిక వసతులు లేక మరణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వాటిని అభివృద్ధి చేయడంలో ఏమాత్రం కూడా పట్టించుకోలేదని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి న్యాయం చేయకుండా రాష్ట్రానికి నేనే ముఖ్యమంత్రి అన్నట్టు విదేశాలు తిరుగుతూ విద్యారంగాన్ని పూర్తిగా నీరుగారిస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోయిన చరిత్ర రాష్ట్రంలో ఉందని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వం కూలిపోవడానికి విద్యార్థులు నిరుద్యోగులు ప్రధాన పాత్ర వహించారని నేడు కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు పరిష్కరించకపోతే కూటమి ప్రభుత్వాన్ని కూలగొట్టేందుకు విద్యార్థులు అగ్ర భాగాన నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కర్నూలు జిల్లాలో ఉన్న రాయలసీమ క్లస్టర్ ఉర్దూ యూనివర్సిటీల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈనెల 12వ తేదీ అనంతపురంలో ముగింపు సభ నిర్వహిస్తామని ఈ సభ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సభకు ఏఐవైఎఫ్ నాయకులు పూలమాలలు వేసి స్వాగతాలు పలికారు. వామపక్ష విద్యార్థి నాయకులు భాస్కర్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి.శ్రావణి,సంఘీభావం తెలిపారు. ప్రజానాట్యమండలి కళాకారులు నృత్యాలతో, విప్లవ గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మస్తాన్, ఫణీంద్ర, చలవతి నాగభూషణం గర్ల్స్ కమిటీ సభ్యులు హరిత, రాష్ట్ర నాయకులు యశ్వంత్, మాధవ,అమర్,అభి, జిల్లా కార్యదర్శి షాబీర్ భాష, జిల్లా ఆఫీస్ బేరర్స్ శరత్ కుమార్,రంగస్వామి,థామస్, దస్తగిరి,ఈరేష్, నగర కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న విద్యుత్ వెలుగులతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్

## గొప్ప కార్యక్రమం అంటున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు, నవంబరు 10, వుదయం ప్రతినిది నెల్లూరు రూరల్‌లో అట్టహాసంగా చంద్రన్న విద్యుత్ వెలుగులు కార్యక్రమం ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. నెల్లూరురూరల్ లో మొత్తం 26 ప్రాంతాలలో 3 ఫేజ్ కరెంటు పనులు, 17 ప్రాంతాలలో పనులు పూర్తి అయినట్లు తెలుస్తుంది. సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల వారి మాటల్లో, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల కరెంటు కష్టాలకు చెక్ పెడుతూ, ఎటువంటి అంతరాయం లేకుండా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించడమే చంద్రన్న వెలుగుల కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 1వ డివిజన్ కోడూరుపాడు ఎస్.టి. కాలనీలో ఘనంగా నిర్వహించిన చంద్రన్న విద్యుత్‌వెలుగుల కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక రైతు మట్టెపు రమణయ్య యాదవ్ చేత విద్యుత్ వెలుగుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ విద్యుత్ అభివృద్ధి పనులతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3-ఫేజ్ కరెంటు, 24 గంటల కరెంటు కోసం 9,139 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం కరెంటు అభివృద్ధి పనులు శరవేగంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఒక్క నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నాణ్యమైన కరెంటు కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుందని, దీంతో 80 వేల మంది ప్రజలకు కరెంటు కష్టాలు పూర్తిగా తీరనున్నట్లు చెప్పారు. అలాగే 6,122 రైతు కుటుంబాలకు, 2,288 మంది చిన్న వ్యాపారస్థులకు, 225 చిన్న పరిశ్రమలకు కూడా మేలు జరగబోతున్నదన్నారు. అలాగే భగత్ సింగ్ కాలనీ తరహాలో కోడూరుపాడు ఎస్.టి. కాలనీలో గిరిజనుల పట్టాల కోసం స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి కృషి చేస్తానని చెప్పారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలతో సంబంధం లేకుండా అభివృద్ధి కార్యక్రమాల సాధనకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. రూరల్‌లో మొత్తం 26 ప్రాంతాలలో 3 ఫేజ్ కరెంటు పనులు జరిగాయని, వాటిలో 17 ప్రాంతాలలో పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని చెప్పారు. రూరల్‌లోని 17 ప్రాంతాలలో ఒకే సమయానికి ఎక్కడికక్కడ స్థానిక రైతుల చేత కూటమి స్థానిక నాయకులు ప్రారంభించినట్లు చెప్పారు. మిగిలిన 9 ప్రాంతాలలో పనులు పూర్తయి, ఛార్జింగ్ దశలో ఉన్నాయి. వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ ఈ రాఘవేంద్రన్ కార్పొరేటర్ జానా నాగరాజు, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, స్థానిక ప్రజాప్రతినిధులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాజాలో ఆగని రక్తపాతం

ఇజ్రాయిల్ తన ఉన్మాద చర్యలతో గాజాలో మళ్లీ అలజడిని సృష్టించింది. ఇజ్రాయిల్ సైన్యం దాడులను కొనసాగించింది. తాజా దాడుల్లో ముగ్గురు పాలస్తీనియన్లు మృతి చెందారు. ఇప్పటి వరకు జరిగిన దాడుల్లో మరణించిన వారి సంఖ్య 69 వేలకు పైగా చేరుకున్నది. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయాన్నివెల్లడించింది. అమెరికా మధ్యవర్తిత్వంతో గతనెల 10న కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. అయితే ఇజ్రాయిల్ మాత్రం ఈ ఒప్పందాన్ని పదేపదే ఉల్లంఘిస్తూ గాజాలో మానవహౌమానికి పాల్పడుతున్నది. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం.. ఇజ్రాయిల్ శనివారం జరిపిన దాడుల్లో బురైజ్ శరణార్థ శిబిరంలో ఒక పాలస్తీనా వ్యక్తి, అలాగే ఉత్తర, దక్షిణ గాజాలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇక 2023 అక్టోబర్ 7 నుంచి ఇప్పటి వరకు గాజాలో మరణించిన వారి సంఖ్య 69,169కి చేరింది. కాల్పుల విరమణ అనంతరం కూడా ఇజ్రాయిల్ బలగాలు కనీసం 240 మందిని పొట్టనబెట్టుకున్నాయి. హమాస్ 2014లో గాజా యుద్ధ సమయంలో మృతి చెందిన ఇజ్రాయిల్ అధికారి హాదర్ గోల్డిన్ మృతదేహాన్ని రఫా నగరంలో ఒక సొరంగం నుంచి వెలికి తీశారు. అదే ప్రాంతంలో ఆరుగురు పాలస్తీనా భద్రతా సభ్యుల మృతదేహాలు కూడా లభించాయని హమాస్ తెలిపింది. గాజా, ఈజిప్ట్ మధ్యనున్న రఫా సరిహద్దును అత్యవసర వైద్య సేవల కోసం తిరిగి తెరవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) పిలుపునిచ్చిన నేపథ్యంలో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం గమనార్హం. డబ్ల్యూహెచ్‌ఓ సమాచారం ప్రకారం.. ఇప్పటివరకు 4000 మంది పాలస్తీనియన్ రోగులు రఫా సరిహద్దు ద్వారా గాజాను విడిచి ఈజిప్ట్, ఇతర దేశాల్లో చికిత్స పొందారు. 16,500 మంది పేషెంట్లు విదేశాల్లో వైద్యం పొందేందుకు ఎదురు చూస్తున్నారు. ఇక పశ్చిమ తీర ప్రాంతంలో కూడా పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నాయి. ఇజ్రాయిల్ సైనికులు, వలసదారుల దాడులు పెరిగాయి. పశ్చిమ నాబ్లస్ సమీపంలోని బీటా పట్టణంలో ఆలివ్ పంట కోయడానికి వెళ్లిన పాలస్తీనా రైతులపై ఇజ్రాయిల్ సెట్లర్లు దాడికి దిగారు. ఈ ఘటనలో రైతులతో పాటు పలువురు కార్యకర్తలు, జర్నలిస్టులపై ఇజ్రాయిల్ వలసదారులు దాడి చేశారు.

హృదయం




## సంపాదకీయం

## అమెరికాలో షట్‌డౌన్ కార్పొరేట్ ప్రయోజనాలు

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తి అయిన అమెరికాలో, ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని విధంగా ఒక వింత సమస్య తరచుగా తలెత్తుతున్నది. అదే ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదల లేదా షట్ డౌన్. ఇలా ఎందుకు జరుగుతున్నది? అమెరికాలో ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా సాగాలంటే అవసరమైన ఖర్చు పెట్టడానికి అక్కడి పార్లమెంటు చట్టపరమైన అనుమతి కావాలి. దేశం అప్పుల పాలు కాకుండా ప్రభుత్వ దుబారా ఖర్చులను నిరోధించేందుకు 1870వ సంవత్సరంలో యాంటీ డెఫిషియన్సీ చట్టం (ఏడీఏ)ద్వారా ఈ విధానం ప్రవేశపెట్టారు. ఫెడరల్ ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులందించేందుకు పార్లమెంట్ తప్పనిసరిగా ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే బడ్జెట్ ఆమోదించాలి. అందులో విఫలమైతే, దేశంలోని పలు విభాగాల సేవలు మూసివేయబడతాయి. దీనినే ప్రభుత్వ షట్ డౌన్ అంటారు. వందమంది సభ్యులున్న సెనేట్‌లో మెజారిటీకి అవసరమైన అరవై ఓట్లు పొందలేని కారణంగా ఈ బిల్లు ఆమోదం పొందలేకపోయింది. దీంతో పాటు ఆమోదం పొందాల్సిన రిపబ్లికన్ ఫండింగ్ బిల్లుకూడా వీగిపోయింది. అందువలన అక్టోబర్ ఒకటి 2015 నుండి అమెరికాలో షట్ డౌన్ మొదలైంది. అధికార రిపబ్లికన్ పార్టీ (డోనాల్డ్ ట్రంప్), ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ సంక్షోభానికి దారితీసింది. ఆరోగ్య సంరక్షణ నిధులు కొనసాగించాలని, వలస విధానాలు వంటి కీలక రాజకీయ డిమాండ్లను నిధుల బిల్లుకు జతచేయాలని డెమోక్రాట్లు డిమాండ్. డెమోక్రాట్ల పాలనలో రాష్ట్రాలకు కేటాయించిన అభివృద్ధి నిధులను నిలిపివేయడం, అలాగే ప్రభుత్వ ఉద్యోగుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న వారిని తొలగిస్తానని బహిరంగంగా ట్రంప్ బెదిరించడం ఈ షట్‌డౌన్‌కి ప్రధాన కారణాలుగా మీడియా, పరిశీలకులు చెబుతున్న విషయాలు. పాలకవర్గాలకు దేశ ప్రజలకంటే కార్పొరేట్ ప్రయోజనాలే ప్రధానంగా తెరమీదకి రావడంతో షట్‌డౌన్ దుస్థితి పదే పదే దాపురిస్తున్నది. అమెరికాలోని రెండు ప్రధాన పాలకవర్గ పార్టీలైన రిపబ్లిక్, డెమొక్రాట్ పార్టీలు రెండు పైకి నినాదాలు ఏమిచ్చినప్పటికీ ఆచరణలో కార్పొరట్ ప్రయోజనాలే లక్ష్యంగా పని చేస్తున్నాయడంలో సందేహం లేదు. షట్‌డౌన్ కారణంగా లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులు జీతంలేని బలవంతపు సెలవులకు నెట్టివేయబడుతున్నారు. షట్ డౌన్ ఎత్తివేసిన తర్వాత వారిలో కొందరికి కొంతమేర జీతాలిచ్చే అవకాశం ఉంది. కానీ అనేక డిపార్ట్‌మెం ట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తిరిగి విధుల్లోకి తీసుకోబడినప్పటికీ షట్‌డౌన్ కాలంగా కోల్పోయిన వేతనాలు మాత్రం తిరిగి పొందడం లేదు. ఇది అడ్మినిస్ట్రేటివ్ డిఫాల్ట్ కాదు, వర్గ ప్రయోజనాల రాజకీయ కారణంగా జరిగింది. బడ్జెట్ ఆమోదించకపోవడం అనేది కార్పొరేట్ల కనుసన్నల్లో నడిచే పార్టీలకు వారి రాజకీయ కోర్కెలు తీర్చుకునే ఆయుధంగా మారింది. ఎవరు అధికారంలో ఉన్న తరచూ ఈ ఆయుధం ప్రయోగిస్తూనే ఉండటం వల్ల అనేకసార్లు ఇలాంటి షట్‌డౌన్ సంక్షోభాలు తలెత్తాయి. ట్రంప్ హయాం లో అది మరింత ప్రమాదకరంగా మారింది. అందువల్ల నేడు అమెరికాలో నేషనల్ సెక్యూరిటీ, పబ్లిక్ సేఫ్టీ, ప్రొటెక్షన్ ఆఫ్ ప్రాపర్టీ ఇబ్బందిగా మారింది. అమెరికాలో 65 నుండి 75శాతం ఉద్యోగులు, కార్మికులు ఈ నెల జీతం అయిపోయి మరుసటి నెల జీతం కోసం ఎదురు చూస్తూ జీవిస్తారు.అందువల్ల ఇంటి అద్దెలు, కరెంటు, వాటర్, గ్యాస్, నిత్యావసర సరుకులు, విద్య, వైద్యం లాంటి యుటిలిటీ బిల్స్ చెల్లించలేని స్థితికి చేరుకున్నారు. అనేకమంది ఎసెన్షి యల్ వర్కర్స్ యొక్క ఉద్యోగాలు పోవడం వల్ల వారి కుటుంబాలకు తిండి పెట్టలేక ఫుడ్ బ్యాంకులకు తరలించాల్సిన దారుణమైన పరిస్థితి వచ్చింది. అలాగే స్కిల్డ్ ప్రొఫెషనల్ కూడా రీతీఅరశీఅ స్త్రుబ%ఝ%తీసర గాను, ఉబర్ డ్రైవర్స్ గాను, లిఫ్ట్ ఆపరేటర్స్‌గాను పనిచేయాల్సి వస్తున్నది. సకాలంలో ఈఎంఐలు చెల్లించ లేకపోవడం వలన వారి సిబిల్ స్కోర్‌లు పడిపోయాయి. అలాగే రోజువారి అవసరాలకు క్రెడిట్ కార్డులు వాడి సకాలంలో ఆయా మొత్తాలను చెల్లించకపోవడం వలన, వాటిపై వడ్డీల భారం పెరిగి అప్పు మరింత పెరిగిపోతున్నది. ఉద్యోగాలు లేక జీతాలు లేక కొనుగోలు శక్తి తగ్గటం వలన అనేక పలు వ్యాపారాలు మూతపడ్డాయి. అందువలన కాఫీ షాపులలో, ఐటీ సంస్థలలో పనిచేసే తాత్కాలిక ఉద్యోగులు, అలబామా, హంట్ విల్లే ప్రాంతాలలో నివసించే వ్యవసాయ పరిశోధకులు, ఓహాయోలో ఉండే విఏ నర్సులు, కాలిఫోర్నియాలో ఉండే ఫారెస్ట్ ఫైర్ ఫైటర్స్, టెక్సాస్‌లో ఉండే బోర్డర్ ఏజెంట్స్ లాంటి అసంఘటిత రంగ కార్మికులు ఉద్యోగాలు, జీతాలు కోల్పోయారు. అంతేగాకుండా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ (ఏటిసి), ట్రాన్స్‌పోర్ట్ స్టేషన్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ (టిఎస్‌ఎ)లలో జీతం లేకుండా పనిచేయాల్సి రావడం వలన వారిలో తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ రంగాల్లో ఔట్‌సోర్సింగ్ స్టాఫ్‌ను తీసివేయడం వల్ల ఎయిర్ ట్రాఫిక్ జామ్స్ ఏర్పడుతున్నాయి. లాస్‌ఏంజిల్స్ లాంటి ముఖ్యమైన చోట టర్మినల్స్ మూసివేశారు. ఇలా ఉద్యోగాలు కోల్పోయిన వారు నేడు అమెరికాలో 14లక్షల వరకు ఉంటారు. వీరందరూ వాషింగ్టన్ డిసి లాంటి మెట్రోపాలిటన్ సిటీలలో 15శాతం నివసిస్తుండగా మిగతా 85శాతం వివిధ రాష్ట్రాలు, టెరిటరీలలో ఉంటున్నారు. అందువలన ఇది ప్రాంతీయ సమస్య కాదు. మొత్తం అమెరికా దేశ సమస్యగా మారింది. అంతేగాకుండా షట్ డౌన్ వల్ల ప్రభుత్వ (ఎస్‌ఎన్‌ఏపి) సప్లిమెంటల్ న్యూట్రిషన్ అసిస్టెంట్ ప్రోగ్రాంకి నిధులు సమకూర్చడం ఆపివేసింది. ఈ పథకం ద్వారా 42 లక్షల పేద ప్రజలకు అమెరికా ఫుడ్ అందిస్తూ ఆదుకుంటున్నది. ఇది దేశ జనాభాలో పది శాతం. దీనివల్ల పిల్లలు, పేదలు, ముసలివారే ఎనభై శాతం ప్రయోజనం పొందుతున్నారు. ఎస్‌ఎన్‌ఏపి పథకం ఆగిపోవడం వలన అగ్రికల్చరల్ వస్తువుల అమ్మకం దెబ్బతిన్నది. ఈ పథకం అనేది ఈబీటి (ఎలక్ట్రానిక్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) కార్డు ద్వారా బదిలీ చేయబడి పేదలకు ఆసరాగా ఉండేది. ఇలా ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగులు, తాత్కాలిక ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయి జీతాలు లేక, పేదల ఎస్‌ఎన్‌ఏపీ పథకం ఆగిపోవడం వలన ప్రజలు డబ్బు ఖర్చు చేయలేని స్థితికి వచ్చారు. అందువల్ల రెస్టారెంట్లు, కాఫీ షాపులు, చిన్నచిన్న రిటైలర్స్, ప్రభుత్వ ఆఫీసులు, మిలటరీ బేసిన్‌లలో కస్టమర్స్ పూర్తిగా తగ్గిపోయారు. ఇది స్థానిక ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థపై పడింది. ఈషట్‌డౌన్ అమెరికా ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. దేశానికి ఊహించని నష్టాన్ని తెచ్చింది. ఇక్కడి ఆర్థిక అనిశ్చితి వల్ల ప్రపంచ స్టాక్ మార్కెట్లు, విదేశీ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనయ్యాయి. అమెరికా తన దేశ బడ్జెట్ ఆమోదింప చేసుకోలేక పోవడం, ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడుదారుల విశ్వాసాన్ని దెబ్బతీ స్తున్నది. ఇది ప్రపంచ పెట్టుబడుల ప్రవాహాన్ని తగ్గిస్తుంది. అంతేకాక అనేక కీలకాంశాల సమాచారాన్ని సేకరించే సంస్థల కార్యకలాపాలు ఆగిపోయాయి. ఈ సమాచారం లేకపోవడం వల్ల ప్రపంచ బ్యాంకులతో సహా అంతర్జాతీయ సంస్థలు, ఫెడరల్ రిజర్వ్ వంటివి సరైన నిర్ణయాలు తీసుకోలేవు. షట్‌డౌన్ ఎక్కువకాలం కొనసాగితే అమెరికన్ కంపెనీలు ఖర్చులను తగ్గించుకుం టాయి. దీనివల్ల మన దేశ ఐటీ సేవల ఎగుమతులు తగ్గిపోయే ప్రమాదం ఉంది.

# విద్యా హక్కు పరిరక్షణ అందరి బాధ్యత

ప్రతి సంవత్సరం నవంబర్ 11న దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటున్నాం. దీన్నే రాష్ట్రీయ శిక్షా దివస్ అని కూడా పిలుస్తారు. దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ పనిచేశారు. 1947 నుంచి 1958 వరకు తన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహించారు. భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా కూడా ఆయన సేవలందించారు. జాతీయ విద్యా దినోత్సవాన్ని 2008 నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా విద్యా హక్కు పరి రక్షణ గురించి ఆలోచించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. విద్యా హక్కు చట్టం హామీ ఇచ్చినవిధంగా వీరందరికీ వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనందించడమూ ఒక సవాలే. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగంమందిబీ ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మాని వేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55% షెడ్యూల్డ్ తెగల్లో 63% దాకా ఉందని అంచనా. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేక పోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యా యుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు, ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశం లోనే ఉన్నట్లు వెల్లడైంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిలో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించ గలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశు రాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది




ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారత దేశానికి రాష్ట్రప్రతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటాము. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్టపతిగా పదవీకాలం ముగియ గానే చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు'శబ్దంధకారే స్సాత్/ 'రు'శబ్దంతి నిరోధతః, అంధకార నిరోధితం/ గురురీత్య బిదీయతే... అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ద గలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యా యులు గుర్తుంచు కోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించ వలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచు కున్నారు. ఇందుకు ఉదాహరణ లుగా శ్రీరాముడు– విశ్వామిత్రుడు, శ్రీకృష్ణుడు– సాందీపుడు, శివాజీ– సమర్థ రామదాసు, వివేకానంద– రామకృష్ణ పరమ హంసలను పేర్కొనవచ్చు. మాతృదేవోభవ– పితృదేవోభవ– ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దు తున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించు కోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషిచేయాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 'మార్చలేని గతాన్ని గురించి ఆలోచించవద్దు.. చేతిలోఉన్న భవిష్యత్తు కోసం శ్రమించు' అనేవారు. ఉపాధ్యాయ లోకం కానీ రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనక బడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయుల కృషి పరంగా ఇది చాలా కీలక సమయం. విద్య యొక్క భవిష్యత్తును మరియు బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునః సమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారుచేసే విధంగా విద్యాలక్ష్యం వుండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారి పోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణ బద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# తెలంగాణ ముస్లిం మైనారిటీల స్థితిగతులు.




2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించినప్పుడు, ముస్లిం మైనారిటీలలో అనేక కొత్త ఆశలు, ఆకాంక్షలు చిగురించాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ముస్లిం జనాభా సాంద్రత, చారిత్రకంగా ఏర్పడిన సామాజిక, సాంస్కృతిక ప్రభావం, ఆ తర్వాతి కాలంలో ఎదురైన వెనుకబాటుతనం, ఇవన్నీ కలసి తెలంగాణ ముస్లింల స్థితిగతులకు ప్రత్యేక గుర్తింపునిచ్చాయి, వారి సామాజిక పరిస్థితిని ప్రత్యేకంగా తీర్చిదిద్దాయి. 2011 జనగణన ప్రకారం తెలంగాణ జనాభాలో ముస్లింలు 12.7 శాతం, అంటే దాదాపు 44.62 లక్షల మంది. 2024లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, విద్యా, ఉపాధి, ఆర్థిక, రాజకీయ, కులాల సర్వే ప్రకారం ముస్లిం జనాభా 12.56 శాతం, అంటే సుమారు 50 లక్షలు అని తెలుస్తోంది. ఈ రెండు గణాంకాలు చూపుతున్నదేమిటంటే, గత పదేళ్లలో ముస్లిం జనాభా వృద్ధి సహజమైన పెరుగుదల రేటుతో ఉన్నప్పటికీ, శాతం పరంగా దాదాపు స్థిరంగా కొనసాగింది. దీని అర్థం ముస్లింల సామాజిక స్థితి, అభివృద్ధి సూచీలు కేవలం సంఖ్యల రూపంలో కాకుండా, వారి విద్య, ఉపాధి, జీవన ప్రమాణాల వంటి నాణ్యతా అంశాల ఆధారంగానే అంచనా వేయాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ముస్లింల స్థితి సచార్ కమిటీ నివేదికలో స్పష్టంగా ఉటంకించబడింది. చదువులో వెనుకబాటుతనం, నిరుద్యోగం, పేదరికం ముస్లింలను సామాజిక వెనుకబాటుకు గురిచేయగా, 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముస్లిం వర్గాలకు సామాజిక, విద్యా వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్ కల్పించింది. ఆ సమయంలో 4 శాతం రిజర్వేషన్ అమల్లోకి వచ్చింది. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కూడా అదే విధానం కొనసాగించబడింది. ఈ రిజర్వేషన్ వల్ల వేలాది ముస్లిం విద్యార్థులు, అభ్యర్థులు విద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు పొందినట్లు ప్రభుత్వ నివేదికలు సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఉన్నత స్థాయి ఉపాధి అవకాశాల్లో ముస్లింల ప్రాతినిధ్యం ఇంకా పరిమితంగానే ఉంది.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముస్లింల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం విశేష బడ్జెట్ కేటాయింపులు చేసింది. 2014 – 15 లో మైనారిటీ సంక్షేమ బడ్జెట్ సుమారు వెయ్యి కోట్ల రూపాయలలోపు ఉండగా, 2023 – 24లో అది 2200 కోట్లకు పైగా చేరుకుంది. 2024 – 25లో 2262 కోట్లు, 2025 – 26లో 3591 కోట్లు కేటాయించడం ద్వారా ముస్లింల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చినట్లు ప్రభుత్వాలు చెబుతున్నాయి. షాదీ ముబారక్ పథకం ద్వారా పేద ముస్లిం అమ్మాయిల వివాహానికి 1,00,116 ఆర్థిక సహాయం అందించబడగా, వేలాది కుటుంబాలు లబ్ధిపొందాయి. మైనారిటీ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యా రుణ సబ్సిడీలు అనేకమందికి అవకాశాలను కల్పించాయి. ముఖ్యంగా తెలంగాణ మైనారిటీ గురుకులాల స్థాపన ద్వారా వేలాది ముస్లిం పిల్లలకు నాణ్యమైన ఆంగ్లమాధ్యమ విద్య అందుబాటులోకి వచ్చింది. 2014లో ఒకే పాఠశాలతో ప్రారంభమైన ఈ యోజన ప్రస్తుతం రెండు వందలకు పైగా పాఠశాలలుగా విస్తరించింది. అయినప్పటికీ, ఈ విద్యాసంస్థలలో బోధనా నాణ్యత, ఉపాధ్యాయుల నియామకాలు, మౌలిక సదుపాయాల లోపాలు తరచూ విమర్శలకు గురవుతున్నాయి. హైదరాబాద్‌లో ముస్లింల జనాభా సాంద్రత ప్రత్యేకంగా గమనించదగినది. పాతనగరంలోని అనేక నియోజకవర్గాల్లో ముస్లింల శాతం 40 శాతం దాటగా, నగరవ్యాప్తంగా అది 30 శాతం వరకు ఉంటుంది. ఈ ప్రాతిపదిక పార్టీకి బలమైన రాజకీయ స్థావరాన్ని ఇచ్చింది. తెలంగాణ అసెంబ్లీలో %ూ×వీ×వీ%కు 7 స్థానాలు ఉన్నప్పటికీ, రాష్ట్ర వ్యాప్తంగా చూసుకుంటే, ముస్లింల జనాభా శాతానికి సరిపోయే ప్రాతినిధ్యం కనబడడం లేదు. వాస్తవానికి తెలంగాణ అసెంబ్లీలో కనీసం 15 – 18 మంది ముస్లిం ఎమ్మెల్యేలు ఉండాలని అంచనా, కానీ అది జరగడంలేదు. రాజకీయంగా హైదరాబాద్ ముస్లింల ఓటు అధికశాతం కు వెళుతుంది. హైదరాబాదు వరకు కొంతమంది ముస్లిం ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, రాష్ట్ర స్థాయిలో ముస్లింల ప్రాతినిధ్యం లేదు. ఫలితంగా అన్నిరకాల విధానపర నిర్ణయాల్లో ముస్లింల స్వరం పరిమితమైపోయింది. గతంలో బీఆరెస్ తో అనుబంధం కలిగిఉన్న ఎం ఐ ఎం, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ తో ఉన్నట్లు కనబడుతోంది. ఈవిధంగా బీఆరెస్ , కాంగ్రెస్ , బీజేపీ పార్టీల వైఖరులు ముస్లింల రాజకీయ దిశను నిర్దేశిస్తున్నాయి. రాష్ట్రంలో బీజేపీ విస్తరణ, హిందుత్వ రాజకీయాల పెరుగుదల ముస్లింలలో భయాన్ని, అభద్రతను, అనిశ్చితిని పెంచుతున్నాయి.కాంగ్రెస్ హామీలు ఇంకా అమలుకు నోచుకోని పరిస్థితిలోనే ఉన్నాయి. గతంలో కేసీఆర్ 12% రిజర్వేషన్ హామీ ఇచ్చినా, అది అమలులోకి రాకపోవడం ముస్లింలలో నిరాశను కలిగించింది. కాంగ్రెస్ కూడా ఆ హామీని నెరవేర్చుతామని చెప్పినా, ఇప్పటివరకు ఏవిధమైన పురోగతీ కనిపించడం లేదు.సామాజిక స్థాయిలో ముస్లింల వెనుకబాటుతనం ఇంకా స్పష్టంగా ఉంది. 2024 – 25 సర్వే ప్రకారం తెలంగాణలో బీసీ వర్గాల వెనుకబాటుతనం సూచీ గా ఉన్న ముస్లింలు తీవ్ర వెనుకబాటులో ఉన్నారని తేలింది. ముస్లింలు మొత్తం రాష్ట్ర జనాభాలో 10.08 శాతం ఉండగా, వీరిలో అధికశాతం పేదరిక రేఖ కంటే దిగువనే జీవిస్తున్నారు. ఆరోగ్యం, గృహావసరం, స్వచ్ఛత వంటి మౌలిక అవసరాల్లో ఈ వర్గం ఇతర కులాలతో పోల్చితే బాగా వెనుకబడి ఉంది. వక్ఫ్ భూముల అక్రమ ఆక్రమణ, వాటి సంరక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం ముస్లింల ఆర్థిక స్వావలంబనను దెబ్బతీస్తున్న మరో ప్రధాన సమస్య. హైదరాబాద్ లోని చార్మినార్ , మక్కా మస్జిద్ వంటి చారిత్రక ఆస్తులతో పాటు వేలాది వక్ఫ్ ఎస్టేట్లు సరైన సంరక్షణ లేక నష్టపోతున్నాయి. ఈ సమస్య పరిష్కారమైతే ముస్లింల ఆర్థిక అభివృద్ధికి పెద్ద మూలధనం లభించవచ్చు.ముస్లిం మహిళల పరిస్థితి కూడా ప్రత్యేక ప్రస్తావనీయ అంశమే. షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా ఉపశమనం ఇచ్చినా, విద్యలో భాగస్వామ్యం, ఉపాధి అవకాశాల పరంగా మహిళలు ఇంకా వెనుకబడి ఉన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు, పాఠశాల మధ్యలోనే విడిచిపెట్టడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. మరోవైపు, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివిన ముస్లిం బాలికలు ఉన్నత విద్యలో చేరుతున్నప్పటికీ అదింకా కావలసిన స్థాయికి చేరుకోలేక పోతోందిఈ మొత్తం దృశ్యంలో తెలంగాణ ముస్లింల అభివృద్ధి ఒక మిశ్రమ చిత్రాన్ని చూపిస్తోంది. ఒకవైపు బడ్జెట్ కేటాయింపులు, పథకాల విస్తృతి, విద్యావకాశాలు పెరగడం ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. మరోవైపు ప్రాతినిధ్యం లోపం, పేదరికం, నిరుద్యోగం, వక్ఫ్ ఆస్తుల సమస్యలు, సామాజిక అసమానతలు ఇంకా ముస్లిం సమాజాన్ని వెనుకబాటు దిశలోనే నడిపిస్తున్నాయి. 2011 జనగణన గణాంకాల నుండి 2024 సర్వే వరకు ముస్లింల జనాభా దాదాపు స్థిరంగా ఉన్నప్పటికీ, వారి జీవన ప్రమాణాలు ఇంకా అభివృద్ధి చెందలేదని స్పష్టమవుతున్నది. భవిష్యత్తులో ముస్లింల సాధికారత కోసం 4 శాతం రిజర్వేషన్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, సచార్ కమిటీ సూచన మేరకు 12% పెంచడం, విద్యలో నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టడం, వక్ఫ్ ఆస్తుల సంరక్షణ, మహిళా సాధికారతకు ప్రత్యేక పథకాలు, సబ్ ప్లాన్ అమలు, రాజకీయ ప్రాతినిధ్యం పెంపు తప్పనిసరి. ఈ విధంగా ప్రతి ఒక్కరూ సమాన అవకాశాలతో ముందుకు సాగే రాష్ట్ర నిర్మాణమే ప్రజాస్వామ్య విజయానికి అసలైన ప్రమాణం. ఈ దిశగా తెలంగాణ ముస్లింల సాధికారత ఒక సామాజిక బాధ్యత, ఒక న్యాయపర కర్తవ్యంగా మిగిలిపోవాలి.



యండి. ఉస్మాన్ ఖాన్

# దేశ తొలి విద్యా మంత్రి అబుల్ కలాం

దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశాడు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888 ౧ ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో 1888 నవంబర్ 11 న జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/ మౌలానాల వంశం నుండి వచ్చాడు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డాడు. 1890 లో అయన తన కుటుంబంతో కలకత్తా వచ్చాడు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే



బోధించాడు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశాడు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసు కున్నాడు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టాడు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటుచేసాడు. ఆ సమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించ సాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నాదని భావించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించాడు. 1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో '

అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించాడు. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ –ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించాడు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## -నేటి ప్రజావాణికి 51 ఫిర్యాదులు
## -కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం తో కలిసి దరఖాస్తుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు,వివిధ సమస్యలపై సమస్యలపై 51 అర్జీలు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసాలకోర్చి వస్తుంటారని ఈ విషయంలో అధికారులు సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేలా సిద్దంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం డిప్యూటీ కలెక్టర్లు హర్షవర్ధన్, అశోక్ కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీకి జోహార్లు

## -సిపిఐ(ఎమ్ ఎల్) మాస్ లైన్



దమ్మపేట నవంబర్ 10 (వు దయం ప్రతినిధి ):తెలంగాణా రాష్ట్ర గీత రచయిత, ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణా పల్లె పాటకు, ప్రజా గీతానికి తీరని లోటని సిపిఐ (ఎమ్ ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అభిప్రాయ పడింది. అందెశ్రీకి జోహార్లు అర్పించింది. ఆయన కుటుంబానికి, తోటి ప్రజా వాగ్గేయకారులకు సంతాపం తెలియచేస్తున్నది.అందెశ్రీ శ్రామిక వర్గం నుంచి ఎదిగిన ఆసువు ప్రజా గేయ రచయిత. ప్రజా పాటకు ఒక ప్రతినిధి. దిక్కార కవి. పాటను ప్రభువుల మెప్పుకు అప్పగించనీ కవి. పేదరికం భరించిన ప్రజా పాటకు చిరునామాగా నిలిచిన కవి.. అరుదైన పాటగాడు. మాయమై పోతున్న మనిషిని పట్టుక రావాలని తపించిన వాడు. కొమ్మ చెక్కితే బొమ్మరా.. కొలిచి మొక్కితే అమ్మరా అని తాత్వికతను చాటిన వాడు, తెలంగాణా మట్టి పరిమాలాలను, పోరాట గాథలను పట్టి చెప్పిన మట్టి మనుషుల కవి.శ్రమజీవి జీవితం నుంచి ఆవిర్భవించిన ప్రజల గీతాకారుడు అందెశ్రీకి జోహార్లు అందజేసిన అమర్లపూడి రాము

# తెలంగాణ ప్రభుత్వ సహకారం రైతులకు అవగాహన



దమ్మపేట నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): తెలగాణా ప్రభుత్వం సహకారంతో ఎం/యస్ క్రిష్ వ్యాస్ ఏ ఐ, తో అనుసందానం చేసే ప్రక్రియలో ఈ క్రింది గ్రామాల రైతులు అవగాహన కల్పించుటకు వీటి ప్రయోజనాలు : క్రిషివాస్ ఎయి, ద్వారా చీడపీడలు, తెగుళ్లు మరియు పోషకలోపాలు ముందుగా గుర్తించి సమస్య జటిలం కాకుండా సమస్యను ముందుగానే నివారించుకోవడంవలన రైతులు తక్కువ ఖర్చు తో లబ్ది పొందవచ్చు. దీనికి అణుగుణంగా ఈ క్రింద తెలపిన తేదీలలో ఆయా గ్రామాల రైతులు మల్లారం రైతు వేధిక యందు హాజరు కాగలరు. 1) తేదీ 12-11-25 మధ్యాహ్నం 2.30 కు మల్లారం, శాయనరావు పేట రెవెన్యూ గ్రామల రైతులు 2) తేదీ 13-11-25 మధ్యాహ్నం 2.30 ధమ్మపేట రెవెన్యూ గ్రామం రైతులు దీనికి అణుగుణంగా ధమ్మపేట ఏ డి ఏ, అశ్వరావుపేట, ఏవో, ఏ ఈ ఓ, హెచ్ ఈ ఓ, దమ్మపేట తూగోయిలఫెడ్ దమ్మపేట మండల సిబ్బంది, ఆయా గ్రామాల క్రిష్ వ్యాస్, ఎయి వాలంటీర్లు రైతులకు ముందుగా తెలియపరిచి అవగాహన సమావేశాన్ని విజయవంతం చేయగలరు. అని మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు

# వడ్ల కొనుగోలు కేంద్రంలో కుంభకోణంపై జిల్లా అదనపు కలెక్టర్ కు పిర్యాదు





గద్వాల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని రేవులపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంలో భారీ ఆర్థిక అక్రమాలు చోటు చేసుకున్నాయ అన్ని.ఈ కేంద్రంలో పనిచేస్తున్న వివోఏ సమాఖ్య నిధులు మరియు కమిషన్లను అక్రమంగా తన కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు సమాఖ్య రికార్డుల ప్రకారం ప్రతి సీజన్లో వంద నుండి 125 రోజులపాటు పనిచేసినట్లు తప్పుడు లెక్కలు చూపించి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షల్లో రూపాయలు స్వాధీనం చేసుకున్నాడని గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు ,రైతుల వద్ద నుండి నూటికి రెండు రూపాయల కమిషన్ వసూలు చేస్తూ, మహిళా సంఘాల పేరుతో తప్పుడు తీర్మానాలు, ఫోర్జరీ సంతకాలు, చెక్కులు మరియు స్టాంపులు తన నియంత్రణలో ఉంచి దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి అంతేకాక, కొత్త మహిళా సంఘాలు, వికలాంగుల సంఘాలు ఏర్పాటుకు ప్రయత్నం చేయకపోవడం, శ్రీనిధి నిధుల లెక్కలు చూపకపోవడం వంటి అంశాలు కూడా విమర్శల కేంద్ర బిందువుగా మారాయి. గ్రామ మహిళా సంఘానికి రావలసిన సుమారు 16 లక్షల రూపాయలు అక్రమంగా వేరే ఖాతాలకు మళ్లించారని ఈ ఆరోపణలపై అధికారులు తక్షణమే విచారణ జరిపి, వివోఏ పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావుకు వినతి పత్రం అందజేశారు

# రాయపట్నం వద్ద గంజాయి స్వాధీనం

## -ఎస్సై ఉదయ్ కుమార్



ధర్మపురి ,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): మండలంలోని రాయపట్నం శివా రులో ఎస్సై ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన తగర పు.రాజు అనే వ్యక్తి తన స్కూటీలో గంజాయి తరలిస్తు అనుమానస్ప దంగా కనిపించగా ఆ వ్యక్తిని తని ఖీ చేయగా,అతని వద్ద నిషేధిత 130 గ్రాముల గంజాయి దొరికిన ది.ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉద య్ కుమార్ తెలిపారు.ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ యు వత ఎలాంటి మత్తు పదార్థాలు, గంజాయి,మాదాకద్రవ్యాలకు బానిస కాకూడదని, నిషేధిత గంజాయి, మాదాకద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన,సరఫరా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని,గంజా యి గురించి ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్సై తెలిపారు.

# ఎమ్మెల్యే సహకారంతో ఐమాక్స్ లైట్లు ప్రారంభం



వెల్దండ నవంబర్ 10 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండ గ్రామపంచాయతీకి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు చేసిన ఐమాక్స్ లైట్లు సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా పోచమ్మ తండా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుబ్బ తండ శ్రీను నాయక్ బాలునాయక్ విమల్ నాయక్ గోపి నాయక్ గోవర్ధన్ సంధ్య దావు దేశ కిషన్ పెంట్యా జైపాల్ మోత్య వాళ్లు పవన్ శంకర్ . నాయకులు పాల్గొన్నారు

# హజ్రత్ అమినోద్దీన్ ఔలియా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన కాంగ్రెస్ నాయకులు నిఖిల్ రెడ్డి




ఊర్కొండపేట,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం మండలంలోని ఊర్కొండపేట హజ్రత్ అమినోద్దీన్ ఔలియా ఉర్స్ షరీఫ్ వేడుకల్లో మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ద్యాప నిఖిల్ రెడ్డి (DNR) పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారి వెంట జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు

# పేటలో ఘనంగా మాజీ కౌన్సిలర్ మహేష్ జన్మదిన వేడుకలు




నారాయణపేట నవంబర్ 10( వుదయం ప్రతినిధి): నారాయణపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ అధ్యక్షులు యు మహేష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం మిత్రులు,అభిమానులు కలిసి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు పండ్లు,భోజనం పంపిణీ చేశారు. 4 అంగన్వాడీ స్కూల్ లో చిన్న పిల్లలకు పలకలు,బుక్స్,చాక్లేట్,ప్లేట్స్, గ్లాస్ లు పంపిణీ చేశారు.నారాయణ పేట జిల్లా లోని వివిధ గ్రామాల నుండి జన్మదిన వేడుకలకు హాజరయ్యారు.కర్ణాటక నుండి కూడా మహేష్ ఆత్మీయులు ఫ్రెండ్స్,అభిమానులు పెద్ద ఎత్తున నారాయపేటకు వచ్చి పెద్ద పులమలతో శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రముఖ కవి డాక్టర్ అందె శ్రీ అకాల మరణంపై ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సంతాపం



మహబూబ్ నగర్,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రచయిత, ప్రముఖ కవి డాక్టర్ అందె శ్రీ అకాల మరణం పట్ల మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డాక్టర్ అందె శ్రీ గారి మరణంతో తెలంగాణ సాహిత్యరంగానికి, రాష్ట్రానికి తీరని లోటు ఏర్పడిందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన రచనలు, పాటలు ప్రజలకు అపారమైన ప్రేరణగా నిలిచి కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

# ప్రజావాణికి 27 ఫిర్యాదులు



నారాయణపేట టౌన్ నవంబర్ 10( వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాబు మేళాకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థుల ను సన్మానించిన ప్రిన్సిపాల్




భూపాలపల్లి,నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో జాబ్ మేళాకు ఎంపికైనటువంటి విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపల్ మేకల రమేష్ సన్మానించారు వివరాల్లోకి వెళితే ఆదివారం రోజున సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో వృత్తి విద్యా విద్యార్థులకు హన్మకొండ గౌట్ ప్రాక్టీసింగ్ హై స్కూల్ జాబ్ మేళా నిర్వహించారు దీనికి పాఠశాల కళాశాల కి సంబంధించిన నాగిరెడ్డి విక్రమ్ సెకండ్ ఇయర్ ఎంపీసీ రిటైల్ ట్రేడ్లో అపోలో ఫార్మసీ ఎంపికైనట్లు అదేవిధంగా కందికొండ శ్రీదివ్య రిటైల్ ట్రేడ్లో టాటా కంపెనీకి ఎంప్లాయినట్లు వృత్తి విద్య ట్రైనర్ దుండ్రా శ్రీకాంత్ తెలిపారు. వీరికి పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ ట్రైనర్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# జేవిఆర్ఓసిలో టాటా హిటాచి షావల్ ను ప్రారంభించిన సింగరేణి అధికారులు



సత్తుపల్లిజి, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి) జె.వి.ఆర్ ఓసి బేస్ వర్క్ షాప్ లో 4.51 కోట్ల రూపాయలు విలువ కలిగిన 6.5 క్యూబిక్ మీటర్లు సామర్థ్యం కలిగిన టాటా హిటాచి షావల్ ను ఓపెన్ క్యాస్ట్ ల జనరల్ మేనేజర్ డి వి ఎస్ సూర్యనారాయణ రాజు ముఖ్య అతిధిగా హాజరై సత్తుపల్లి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు . తదుపరి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్విఆర్ ప్రహ్లాద్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో జనరల్ మేనేజర్ గారు మాట్లాడుతు సింగరేణి లొ 72 మిలియన్ టన్నుల బొగ్గు టార్గెట్ కు గాను, సింహభాగం బొగ్గు కేవలం సత్తుపల్లి నుండే ఉత్పత్తి అవుతుంది. కావున ఇటువంటి షావల్స్ జె వి ఆర్ ఒ సి కి చాలా అవసరం అని తెలిపారు. జె వి ఆర్ ఒ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ ప్రహ్లాద్ మాట్లాడుతూ ఇంత పెద్ద సామర్థ్యం కలిగిన యంత్రాలను వినియోగించడం వలన యాజమాన్యం నిర్దేశించిన టార్గెట్ ను త్వరగా చేరుకోవచ్చని అన్నారు. అదే విధంగా అతిధులు మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి ఎటువంటి తొందరపాటు లేకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ రక్షణ తో కూడిన ఉత్పత్తి తీయాలని ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సూర్య నారాయణ రాజు సూపరింటెండెంట్ అఫ్ మైన్స్ రాజేశ్వర రావు,ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాస రావు, మేనేజర్ ఆపరేషన్స్ కళ్యాణ్ రామ్, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాన్, యూనియన్ ప్రతినిధులు సముద్రాల సుధాకర్ నరసింహా రావు నీలపాల రామారవు మరియు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి సీఐ సదన్కుమార్



హుస్నాబాద్ చిగురుమామిడి,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): చిగురుమామిడి, మత్తు పదార్థాలు, ఆన్లైన్ బెట్టింగ్ల నిర్మూలన ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని తిమ్మాపూర్ సీఐ గడ్డం సదన్కుమార్ అన్నారు. సోమవారం చిగురుమామిడి పోలీస్స్టేషన్లో "మన ఊరుమన బాధ్యత" గోడపత్రికలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ పేర్కొన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను సేవించడం, అమ్మడం, రవాణా చేయడం, సాగు చేయడం, అలాగే ఆన్లైన్ బెట్టింగ్ ఆడడం లేదా ఇతరులను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మండలంలోని ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్లను కేటాయించామని, గ్రామాల్లో జరిగే అనుమానాస్పద కదలికలపై సమాచారం అందించి సామాజిక బాధ్యతను నెరవేర్చాలని ఆయన సూచించారు.మత్తు పదార్థాల వలన విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సీఐ విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలు, ఆన్లైన్ బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని పోలీస్ సిబ్బందిని ఆయన ఆదేశించారు. పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మత్తు పదార్థాలు సేవించిన వారిని యూరిన్ పరీక్షల ద్వారా నిమిషాల్లోనే గుర్తించే సదుపాయం ఉందని, ఎవరూ తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రేణికుంట సాయికృష్ణ, ఏఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

## -మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్



పెద్దవంగర, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్, ఏపీఎం ఎండీ పాషా అన్నారు. మండలంలోని బొమ్మకల్, కొరిపల్లి, ఉప్పెరగూడెం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్రింటాలుకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369గా ధర నిర్ణయించిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. సరైన తేమశాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో లు యశస్విని, రాజు, సీసీ లు సుధాకర్, సుజాత, ఉమా, కంప్యూటర్ ఆపరేటర్ నూకల అనిల్, వీవోఏ లు, సెంటర్ నిర్వాహకులు, రైతులు రంగు శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడి బరితెగింపు మద్యం మత్తులో చిందులు



చెన్నరావుపేట ,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): నెక్కొండ మండలానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు నిన్న వరంగల్ లో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమానికి ఫంక్షన్ హాల్ లో హాజరై ఒక సంఘానికి నాయకుడు అయిన ఉపాధ్యాయుడు ఫుల్లుగా మద్యం సేవించి తోటి ఉపాధ్యాయులను నానా బూతులు తిడుతూ నేను సంఘానికి నాయకుడిని నన్ను ఎవరేం చేస్తారు.నాకు అందరి అండ దండలు ఉన్నాయి అని వీరంగం సృష్టించి అదే సంఘానికి చెందిన జిల్లా నాయకుని పై దాడి చేయబోయాడని తెలిసింది. ఆ ఉపాధ్యాయుడు నెలల తరబడి పాఠశాలకు హాజరుకాడు పాఠశాలలోని విద్యార్థుల చదువులు నాశనం చేయడమే కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ నన్ను ఎవరు ఏం చేస్తారు నేను అంతే హాజరుకాను అని బహిరంగంగానే గొప్పలు చెప్పుకుంటాడు. ఈయన గారి గురించి ఇటీవల తరచుగా దినపత్రికలలో వచ్చినప్పటికీ అధికారులు కానీ కలెక్టర్ కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు .చదువులు చెప్పవలసిన గురువులు ఇలా విధులకు నెలలు తరబడి హాజరుకాకుండా మద్యం సేవించి అందర్నీ తిట్టడం సమాజంలో చులకనవటం ఎంతవరకు సబబు సదరు ఉపాధ్యాయునిపై జిల్లా మండల అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు ఇప్పటికైనా వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించి సదరు ఉపాధ్యాయునిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆలంపూర్ శాసనసభ్యులు



అలంపూర్ నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ%శీ%లో నేడు ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు అనంతరం ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు, అలాగే రైతులు కష్టపడి పండించిన పంటలను మధ్య దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మార్కెట్లలో పండించిన పంట ధాన్యాలను విక్రయించాలని రైతులకు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా 10వ తరగతి విద్యార్థుల పరీక్షా ఫీజులు చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



హుస్నాబాద్ నవంబర్10(వుదయం ప్రతినిధి): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరి పరీక్షా ఫీజులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన వేతన డబ్బులతో చెల్లించారు.సిద్దిపేట జిల్లాలోని విద్యార్థుల పరీక్షా ఫీజు కోసం రూ.1,41,025 మొత్తాన్ని బండి సంజయ్ తరఫున బీజేపీ నాయకులు సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమవతికి చెక్కు రూపంలో అందజేశారు. 'మోదీ గిఫ్ట్' పేరుతో బండి సంజయ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు గంగిడి మోహన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట జిల్లాలో మొత్తం 1,118 మంది 10వ తరగతి విద్యార్థులు ఉన్నారని, వీరందరి ఫీజును బండి సంజయ్ భరించారని చెప్పారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనకూడదన్న ఉద్దేశ్యంతో మంత్రి స్వచ్ఛందంగా ముందుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయహస్తం అందించిన బండి సంజయ్ కుమార్‌కు బీజేపీ తరఫున గంగిడి మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, బీజేపీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు భూక్యా సంపత్ నాయక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్, నాయకులు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి కోసం....

- పేటలో నేడు బిజెపి అర్ధనగ్న నిరసన ప్రదర్శన
- బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్




నారాయణపేట నవంబర్ 10(వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజలకు కనీస వైద్యం అందించేందుకు ఆస్పత్రి ఏర్పాటు చేయక పోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 11న పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో అర్ధనగ్న నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ తెలిపారు.సోమవారం ఆయన జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 70 వేల జనాభా ఉన్నా పట్టణంలో ఉన్న ఆస్పత్రిని 12 కిలో మీటర్లు దూరంలో ఉన్న మెడికల్ కాలేజీ కి తరలించారని అన్నారు.ఆస్పత్రిని తరలించి 6 నెలలు గడిచిందని అప్పటి నుంచి పట్టణ ప్రజలతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కనీస వైద్యానికి నోచుకోక ఇప్పటి వరకు తమ దృష్టికి వచ్చిన 20 మంది సకాలంలో వైద్యం అందక మరణించారని తెలిపారు.ఆస్పత్రిని తరలించినప్పటి నుంచి బిజెపి అనేక ఉద్యమాలు చేపట్టిందని అయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో స్పందన లేదని అన్నారు.బిజెపి ఉద్యమం చేసినప్పుడు మాజీ డిసిసి అధ్యక్షుడు ప్రెస్ మీట్ పెట్టి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో 8 కోట్లతో ఏరియా ఆస్పత్రి నిర్మిస్తామని అంతేకాకుండా ఎమ్మెల్యే చొరవతో మరో కోటి పెంచి నిర్మిస్తామని ప్రకటించారని ఇప్పటికీ ఒక్క అడుగు ముందుకు వడలేదని అన్నారు.ఇప్పటికే 20 మంది చనిపోయారని అక్కడ చ చ్చిన వాటిని మాత్రం పోస్టు మార్టం కోసం పాత ఆస్పత్రికి తీసుకు వస్తున్నారని అన్నారు.ఇంకెంత మంది చనిపోతే ఏరియా ఆస్పత్రి ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు.తక్షణమే ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఇది వరకు పాత బస్టాండ్ లో ఉన్న చిన్న పిల్లల ఆస్పత్రిలో వెంటనే ఏరియా ఆస్పత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ప్రజల వెంబడి బిజెపి ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.మంగళవారం ఆస్పత్రి ఏర్పాటు కోసం బిజెపి నిర్వంచే అర్ధనగ్న నిరసన ప్రదర్శన లో బిజెపి కార్యకర్తలు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మహబూబ్ నగర్ లో జిల్లాస్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం కమిటీ సమావేశం



మహబూబ్నగర్ నవంబర్10 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ఆర్థిక, గణాంక శాఖ డైరెక్టరేట్ ఆదేశాల ననుసరించి 7 వ చిన్న నీటి పారుదల గణన,రెండవ నీటి వనరుల గణన 2023- 24 సంవత్సరం కు జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ప్రజావాణి అనంతరం జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చైర్మన్ గా,జిల్లా రెవెన్యూ అధికారి,జిల్లా సాగునీటి పారుదల అధికారి,ఎస్.ఈ, విద్యుత్ శాఖ ,ఎస్.ఈ.పంచాయతీ రాజ్,డి.డి.భూగర్భ నీటి పారుదల శాఖ,డి.ఆర్.డి. ఓ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఈ.ఈ,ఇరిగేషన్ డెవలవ్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సభ్యులుగా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మెంబర్ కన్వీనర్ గా జిల్లా స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఇరిగేషన్ గణన అధికారిగా జిల్లా కలెక్టర్,అదనపు ఇరిగేషన్ గణన అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి,మున్సిపల్ గణన అధికారిగా మున్సిపల్ కమిషనర్ ,తహశీల్దార్ మండల ఛార్జీ అధికారిగా ఉంటారని తెలిపారు. గ్రామ ఎన్యూమరేటర్ లుగా వ్యవసాయ విస్తరణ అధికారులు,గ్రామ పాలన అధికారులు,పంచాయతీ కార్యదర్శి,టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిస్టెంట్ లు గా పని చేస్తారని తెలిపారు. ఇరిగేషన్ ఏ. ఈ. ఈ,మండల ప్రణాళిక గణాంక అధికారి సూపర్వైజర్ లుగా ఉంటారని తెలిపారు.తహశీల్దార్ లు వారం రోజుల్లో చార్జి రిజిస్టర్ తయారు చేసి శిక్షణ తరగతులు పూర్తి చేయాలని ఆదేశించారు.శిక్షణ అనంతరం చిన్న నీటి వనరుల గణన ప్రారంభం కానుందని తెలిపారు.సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ మృతికి నివాళులు



మరికల్ నవంబర్ 10 ( వుదయం ప్రతినిధి):మరికల్ మండల కేంద్రంలోని సోమవారం రాష్ట్ర గీత రచయిత కవి అందెశ్రీ కి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఉపాధ్యాయులు విద్యార్థులు నివాళులు అనిపించి రెండు నిమిషాలు మౌనం పాటించారు కవి రాష్ట్ర గీతం ఎంతో మధురంగా పాడారని ఆయన మన రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసిన పాటలు తెలంగాణ ఉద్యమానికి ఎంతో తోడు పడ్డదని వాళ్లు అన్నారు ఈ కార్యక్రమంలో నోబెల్ టాలెంట్ కరస్పాండెంట్ అనిల్ కుమార్ నవనీత వెంకటేశ్వర్లు వినీతమ్మ జ్యోతి అనిల్ కుమార్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలలో అక్షయపాత్ర వెంటనే రద్దు చేయాలి



ధన్వాడనవంబర్ 10 ( వుదయం ప్రతినిధి): ధన్వాడ మండల కేంద్రంలోని సోమవారం సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు టి వెంకటేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలల్లో అక్షయపాత్ర వద్దు వంటశాలలో ముద్దని ఆయన అన్నారు మధ్యాహ్న భోజనం కార్మికుల ఆధ్వర్యంలో నల్ల బీడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు అదేవిధంగా తదితర మండలాలలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మండల విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బలహీనులు పేద విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు మంచి భోజనం అందిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలన్నీ వేతనాలు పెంచాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న అక్షయపాత్ర పథకాన్ని వెంటనే తొలగించాలని ఆయన అన్నారు 11వ తేదీన నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర సరేనా ఆందోళన చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు సునీతమ్మ ఎల్లమ్మ అనురాధ అంజమ్మ రేఖ శాయిదా బేగం నూర్జనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన సింగరేణి అధికారులకు ఘనంగా సన్మానం

- ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్.




సత్తుపల్లి నవంబర్ 10 (వుదయం ప్రతినిధి ): సత్తుపల్లి పట్టణం సింగరేణిలో కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు బదిలీపై కొత్తగూడెం ఏరియా వీ.కే ఓసి ప్రాజెక్ట్ కు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా వెళ్తున్న సందర్భంగా మరియు అదేవిధంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ సునీల్ వర్మ ను ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభ్యున్నతికి కార్మిక వర్గంతో కలిసిమెలిసి ఉత్పత్తి , ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించినటువంటి ఆఫీసర్ నరసింహారావు అని కొనియాడారు. సింగరేణి సంస్థ సత్తుపల్లిలో ప్రప్రదమంగా నిర్వహించినటువంటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కీలకపాత్ర పోషించినటువంటి నరసింహారావు ని అభినందించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి మరియు సత్తుపల్లి కిష్టారం ఓసి కి నిర్దేశించినటువంటి ఉత్పత్తి లక్ష్యం 28 లక్షల ఉత్పత్తి , రవాణాకు ఐఎన్టియుసి యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది అని తెలియజేస్తూ కిష్టారం ఓసి అధికారులు , ఉద్యోగుల సహాయ సహకారాలతో ఉత్పత్తి సాధనకు కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు అఫ్రోజ్ రాజశేఖర్ గాదల రాజశేఖర్ అవునూరీ రాజేశ్వరరావుసందిరి శ్రీనివాస్ ,సంపత్ రాజశేఖర్, ఎం.డి అఫ్రోచ్ హేమంత్ మేడిపల్లి శ్రీనివాస్ రంగనేని శ్రీనాథ్ వామనమూర్తి నజీర్ గుడిపల్లి శ్రీనివాస్ సుక్రు కేడం కోటేశ్వర్ యాకూబ్ బొక్క శ్రీనివాస్ హమీద్ బాజీ సాహెబ్ మాలోత్ శంకర్ డి.ఎల్.ఆర్ కార్మిక సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటపై అవగాహన కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా: నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగును మరింత విస్తరించే దిశగా వ్యవసాయ సహకార సంఘాలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయిల్ పామ్ పంటపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో రైతులు అధిక లాభాలను పొందే మార్గంగా ఆయిల్ పామ్ పంటను స్వీకరించాలని, సహకార సంఘాలు రైతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో కనీసం 100 ఎకరాలలో రాబోయే యాసంగి సీజన్‌లో ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని, మొత్తం జిల్లాలో 2000 ఎకరాల వరకు విస్తరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం జరుగుతున్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే 6 నుండి 8 నెలల్లో పూర్తవుతుందని తెలిపారు. ప్రతి ఎకరానికి మొక్కలు నాటడానికి, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సబ్సిడీతో పాటు, మొదటి నాలుగు సంవత్సరాల వరకు ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు. మొదటి మూడు సంవత్సరాలు రైతులు మొక్కజొన్న, మిరప, కూరగాయలు, వేరుశనగ వంటి అంతర్ పంటల ద్వారా ఆదాయం పొందవచ్చని చెప్పారు. నాలుగవ సంవత్సరం నుండి ప్రతి ఎకరానికి లక్ష రూపాయల వరకు లాభం లభిస్తుందని, ఆయిల్ పామ్ మొక్క ఒకసారి నాటితే 30 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం వస్తుందని కలెక్టర్ వివరించారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాల లాభదాయకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి మాల, జిల్లా ఉద్యానవన అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ



మహబూబ్ నగర్ నవంబర్ 10(వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై అందచేసిన దరఖాస్తులు సంబంధిత అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు సమర్పించారు.ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలను,కె.జి. వి లను,గురుకుల పాఠశాలలను సంబంధిత జిల్లా అధికారులు తనిఖీ లు నిర్వహించి విద్యా ఐ అప్ లో నమోదు చేయాలని సూచించారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ప్రభుత్వ చర్యలు.

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



పెద్దపల్లి, నవంబర్ -10(వుదయం ప్రతినిధి): 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,. నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 3 లక్షల 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంతో జిల్లాలో 394 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే 20 రోజులలో 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా సహకార అధికారి శ్రీమాల జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బంది చర్యలు,

**–జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**





నాగర్ కర్నూల్ నవంబర్ 10(వుదయం ప్రతినిధి) సోమ వారం హైదరాబాద్ నుండి వరి, మొక్కజొన్న , పత్తి సేకరణ" పైన సెక్రటేరియట్ లో ప్రధాన పంటల కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అన్ని జిల్లాల కలెక్టర్లు, తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూలుజిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మాట్లాడుతూ......, రైతులకు ఎలాంటి నష్టమూ జరగకుండా అన్ని చర్యలూ చేపట్టాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో రైతులకు కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలనీ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా కొనుగోళ్లు జరగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల నుండి రానున్న నాలుగు వారాల్లో 100% ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు పండించిన ధాన్యం తడవడంతో చాలా ఇబ్బందుల్లో ఉన్నారని, రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులు పండించిన వివిధ రకాల పంటలకు ప్రక్రియలను అత్యంత పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రులు కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ మంత్రులకు వివరించారు. జిల్లావ్యాప్తంగా 1,62,690 ఎకరాల్లో 4,55,532 క్వింటాళ్ల వారి దిగుబడి కానుందని, 58,516 ఎకరాల్లో 1,63,848 క్వింటాళ్ల మొక్కజొన్న దిగుబడి కానని, 2,81,466 ఎకరాల్లో 3,37,759 క్వింటాళ్ల పత్తి దిగుబడి కానున్నట్లు వ్యవసాయ అధికారులు అంచనాల ప్రకారం అవసరమైన కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని, వరి కొనుగోళ్లకు 236 కొనుగోలు కేంద్రాలు, మొక్కజొన్న కొనుగోళ్లకు 15 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 13 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పత్తి కొనుగోళ్లకు 17 కేంద్రాలుగా ఇప్పటివరకు 12 కొనుగోలు కేంద్రాల ద్వారా 27377 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసి 21 కోట్ల రూపాయలను 1295 మంది రైతులకు చెల్లించినట్లు వివరించారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి కొనుగోలు కేంద్రాల వివరాలను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, డిఎం సివిల్ సప్లై రాజేందర్ , జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రఘునాథ్ రావు, డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు పార్టీ అధికారి అనుఫ్ రెడ్డి, మార్క్ ఫైడ్ అధికారి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో, బీసీ రిజర్వేషన్ల ఉద్యమం

**–బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిందే**

**–వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



బీసీ రిజర్వేషన్ల కోసం దీక్ష చేస్తున్న బీసీ సంఘం

హనుమకొండ, నవంబర్ 10 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి పురుడు పోసుకున్న కాకతీయ యూనివర్సిటీ గడ్డ మీద మళ్లీ బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్పించి, బీసీలకు సత్వర న్యాయం చేయాలని, మేమెంతో మాకంతా వాటా అంటూ ధర్మంగా పోరాడుతున్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్డీఎల్సీ ప్రాంగణంలో బీసీ విద్యార్థి జేఏసీ కాకతీయ యూనివర్సిటీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ, బీసీ విద్యార్థులు ధర్మదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ధర్మదీక్షను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీ కులస్తులకు రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి, అగ్రవర్ణ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోయారన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే, కేవలం బీసీలకు మాత్రం రిజర్వేషన్లు లేని కారణంగా రాజకీయంగా, ఆర్థికంగా అణచివేతకు గురిచేయబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థులు చేస్తున్న ధర్మదీక్షతోనైనా కేంద్ర ప్రభుత్వం బీసీలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్లను కల్పించేందుకు ముందుకు రావాలని, లేనియెడల ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి పటిష్టం చేసి, గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరుబాట పట్టి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. కేయూ పాలకమండలి సభ్యులు, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా. చిర్ర రాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పంతానికి పోయి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును అడ్డుకొని బీసీలకు అన్యాయం చేయొద్దని, బీసీ రిజర్వేషన్లను కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పేరు వస్తుందని, బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. అగ్రవర్ణ రాజకీయ పార్టీలలోని నాయకులంతా పార్టీలకతీతంగా బీసీ ఉద్యమంలో కలిసి రాకపోతే వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. కొందరు అగ్రవర్ణ పార్టీలకు తలొగ్గిన నేతలు బీసీ ఉద్యమాన్ని నీరు కార్చేందుకు కుట్రలు చేస్తున్నారని, వారిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ విద్యార్థులు రిజర్వేషన్లను సాధించేందుకు పోరుబాట పట్టారని, వారి పోరాటం ఉగ్రరూపం దాల్చకముందే కేంద్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చి బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్మదీక్షను తెలుగు డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి మామిడి లింగయ్య నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు బోనగాని యాదగిరి గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, దొడ్డపల్లి రఘుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బీసీ నాయకులు బక్కి అవినాష్, ప్రొఫెసర్లు మంద సారంగపాణి, శ్రీనివాసరావు, ఆకుతోట శ్రీనివాస్, సంఘాని మల్లేశ్వర్, కృష్ణ యాదవ్, సంకినేని వెంకన్న, రమేష్, బీసీ విద్యార్థి నాయకులు సుమన్, అజయ్, గణేష్, రాజశేఖర్, రాజ్ కుమార్, నితిన్, సంజీవ్, రాజేష్, అనిల్, వినోద్, సాయి కృష్ణ, మహేష్, నాగరాజ్ యాదవ్, నాగరాజు పటేల్, చిర్ర సుమన్, వేముల మహేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

- సమిష్టిగా ఉండిసమస్యలపై పోరాడి ఇండ్ల స్థలాలు ఇండ్లు సాధించుకోవాలి.
- జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజే ఎఫ్ ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్.



భూపాలపల్లి,నవంబర్ 10(వుదయం ప్రతినిధి): జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలనీ, సమిష్టిగా ఉండి... సమస్యలపై పోరాడి ఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించుకోవాలనీ,జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన లక్ష్యం అని ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు.జర్నలిస్టులకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతురనితెలిపారు.జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుల కు అక్రిడిటేషన్ కార్డ్స్ అందించటం లో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా గడ్డు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టు యూనియన్ల భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూనియన్లకు అతీతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని,రానున్న రోజులలో మీడియాస్థితిగతులు మరింత జటిలంగా మారనున్నాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా ఉండాలని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని సూచించారు. జిల్లా కమిటీలలో ఉన్న బాధ్యులు, సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరూ ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, కోశాధికారి మండల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కొండ్ర రమేష్, జాయింట్ సెక్రటరీలు తూటిచెర్ల దుర్గయ్య, సుంకరి శ్రీధర్, సామల ధనుంజయ, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శి బండి కమలాకర్, కోశాధికారి ఏనుగుల భాస్కర్, ఉపాధ్యక్షులు తిరుపతి, జిల్లా మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, కార్యవర్గ సభ్యులు రహీం పాషా, నామాల రమేష్,మంద జోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# మాతృత్వం మహిళలకు ఒక వరం

**–ప్రతి గర్భిణీ సాధారణ ప్రసవానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.**

**–మాతా శిశు ఆరోగ్య సంరక్షణకు సీమంతాలు తోడ్పాటు**




నాగర్ కర్నూల్ నవంబర్ 10 (వుదయం ప్రతినిధి)భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు 23నవంబర్ 25 పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు సత్యసాయి మహిళల ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించారు.సాయిబాబా దేవాలయం ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ వచ్చిన అతిథులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు మాతృత్వం ఒక వరమని, గర్భస్థ సమయంలో తీసుకోవలసిన పలు జాగ్రత్తలను వివరించారు.ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందాలని సాధారణ ప్రసవానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మాతా శిశు సంరక్షణకు ఈ సీమంతాలు గర్భిణీ ఆరోగ్య నికి తోడ్పాటు అవుతాయని అన్నారు. వైద్యులు సూచించిన మేరకు ప్రతి గర్భిణీ వ్యాధి నిరోధక టీకాలు, పోషక ఆహారం, సూచించిన ప్రత్యేక మందులను వేసుకోవాలని అన్నారు. సాయి మందిరంలో 15 మంది చిన్నారులకు అక్షరాభ్యాసాలు, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాలు, శాలువలతో ప్రత్యేకంగా సన్మానించారు..జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 45 మంది గర్భిణీలకు సామూహిక సీమంతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గర్భిణీలకు నూతన వస్త్రాలు పూలు పండ్లు గాజులు పసుపు కుంకుమలు ఇచ్చి వేద మంత్రో చరణాల మధ్య సామూహిక సీమంతాలను నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద పంపిణీ సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హకీమ్ లక్ష్మి కళ , అదనపు జిల్లా కలెక్టర్ అమరేందర్ సతీమణి శ్రీదేవి , స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ కవిత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. ప్రసన్న, డాక్టర్ మేఘనా రెడ్డి, గర్భిణీలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి మహిళా కన్వీనర్ మిడిదొడ్డి సువర్ణ, సాయి గీత, సావిత్రి , వీణ , జ్యోతి, సునీత , లావణ్య, యాదమ్మ, శారద, పద్మలత, సునందన, సుప్రజ, కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, సాయి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించండి

**–హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**–ప్రజావాణి కార్యక్రమానికి 158 అర్జీలు**



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

హనుమకొండ, నవంబర్ 10 (వుదయం జిల్లా ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను కలెక్టర్ కు తెలియజేయగా ఓపిగ్గా విన్నారు. వెంటనే సంబంధిత అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు 158 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అందెశ్రీ కి అక్షర నివాళులు!

**–డిజిటియు రాష్ట్ర అధ్యక్షులు కొమురయ్య పెంద్యాల**



హనుమకొండ, నవంబర్ 10 (వుదయం జిల్లా ప్రతినిధి) :ఆదేశ్రీ ఆకస్మిక మరణం పొందిన సందర్భము గా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన కొమురయ్య పెండ్యాల డిజిటియు రాష్ట్ర అధ్యక్షులు మరియు కాకతీయ యూనివర్సిటీ బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు నల్లారి. శ్రీనివాస్, డాక్టర్ జగన్, డాక్టరు. కోటేశ్వర్ రావు. సుభాష్ రిపోర్టర్ , డాక్టర్ .వంగాల సుధాకర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ ముచింతల. హనుమంత రావు, రిటైర్డ్ టీచర్ మొగిలి మరియు తదితరులు పాల్గొని , పూలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ సందర్భంగా డిజిటీయు రాష్ట్ర అధ్యక్షులు కొమురయ్య పెండ్యాల మాట్లాడుతు. ప్రముఖ రచయిత అందెశ్రీ ఈరోజు ఉదయం లాలాపేటలోని ఆవారి నివాస గృహంలో ఆకస్మికంగా స్పృహ తప్పి పడిపోయారు. కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్సపొందుతూ మరణించారు. 1961 జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండల పరిధిలోని రేబర్తి గ్రామం(ప్రస్తుతం సిద్దిపేట జిల్లా)లో జన్మించారు. నిరక్షరాస్యుడైన ఎల్లయ్య పశువుల కాపరిగా జీవితం రంభించారు. తగ గళంతో, కలంతో గొప్ప రచయితగా ఎదిగారు. ఆశు కవితలు చెప్పడలో దిట్ట అయిన ఎల్లయ్య గారు, కలం పేరు అందెశ్రీ తో అనేక పాటలు రాసారు. తెలంగాణా ఉద్యమ గీతాలతో పాటు అనేక సామాజిక గీతాలు రచించారు. యమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, కొమ్మ చెక్కితె బొమ్మరా, కొలిచి మొక్కితె అమ్మరా లాంటి పాటలు అందెశ్రీ గారి సామాజిక దృష్టికి ఉదాహరణ గలగల గలగల గల్లు జూడు ఓరుగల్లు అంటూ సుదీర్ఘమైన వరంగల్ జిల్లా చరిత్రను తగ గళంతో ఒక పాటలో వివరించిన గొప్ప సాహితీవేత్త అందెశ్రీ. అందెశ్రీ కలం నుండి మన , తెలంగాణ ఉద్యమాన్ని ఉరకలెత్తించిన జయ జయహే తెలంగాణ గీతం, తెలంగాణా రాష్ట్ర గీతంగా ఎంపికై, ప్రతీ రోజు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఆలపించబడుతున్నది. వరంగల్ ఉమ్మడి జిల్లా కు గర్వ కారణం. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ ని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించి, కోటి రూపాయలు బహుమతిగా అందజేసింది. ఇది ఆయన నిబద్ధతకు , నిదర్శనం కవులకు దక్కిన గౌరవం అందెశ్రీ సేవలకు,వరించిన గౌరవాలు, పురస్కారాలు కాకతీయ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్, రాష్ట్ర ప్రభుత్వం నంది పురస్కారం, యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, జానకమ్మ జాతీయ పురస్కారం, దాశరథి.కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, లోక్ నాయక్ పురస్కారం. మన ఉమ్మడి వరంగల్ జిల్లా అందెశ్రీ ముద్దుబిడ్డ అకాల మరణం విచారకరం. సాహితీ లోకానికి తీరని లోటు. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారి ఉద్యమ స్ఫూర్తి అజరామరం అందరికీ ఆదర్శం అందెశ్రీ మరణం పట్ల డిజిటియు పక్షాన సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నాం వారి ఆశయాలు ఆదర్శనీయం . సమాజం నిండు మనసుతో మీకు నివాళులు అర్పిస్తుంది





# బిజినెస్





## డిజిటల్ పసిడి బాండ్లకు రక్షణ లేదు..!

ఆన్‌లైన్‌లో విక్రయిస్తోన్న పసిడి బాండ్లు తమ నియంత్రణ పరిధిలోకి రావని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) స్పష్టం చేసింది. అలాంటి డిజిటల్ గోల్డ్ ఉత్పత్తులు ప్రస్తుత చట్టాల ప్రకారం అవి సెక్యూరిటీలు గానీ, కమోడిటీ డెరివేటివ్‌లు కావని తెలిపింది. కాబట్టి వాటికి సెబీ నియంత్రణ వర్తించదని.. అవి పూర్తిగా సెబీ వెలుపల పని చేస్తాయని పేర్కొంది. అలాంటి ఉత్పత్తులకు సెక్యూరిటీల మార్కెట్ పరిధిలోని పెట్టుబడిదారుల రక్షణ విధానాలు ఏవీ లేవని హెచ్చరించింది. బంగారంలో పెట్టుబడుల కోసం చాలా మంది ఇటీవల కాలంలో డిజిటల్ గోల్డ్‌పై ఆధారపడుతున్నారు. ముఖ్యంగా దంతేరస్, అక్షయతృతీయ లాంటి రోజున ఫిన్‌టెక్ వేదికలు రూ.100 నుంచే డిజిటల్ పసిడిని ఇంటి వద్ద నుంచే కొనుగోలు చేయవచ్చని వినియోగదారులను ఊరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ వినియోగదారులను అప్రమత్తం చేస్తూ ఈ ప్రకటన విడుదల చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే గోల్డ్ ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మదుపర్లను హెచ్చరించింది. దీనివల్ల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందంటూ తెలిపింది. డిజిటల్ గోల్డ్‌లో కౌంటర్ పార్టీ, ఆపరేషనల్ రిస్కులు పొంచి ఉంటాయని హెచ్చరించింది. అంటే సదరు ప్లాట్‌ఫామ్ తిరిగి డబ్బు చెల్లించలేకపోవడం, నిర్వహణపరమైన ఇబ్బందులకు ఆస్కారం ఉంటుందని తెలిపింది.

## రూ.10,000 కోట్ల ఐపీఓలు.. లిస్ట్‌లో ఫిజిక్స్ వాలా వంటి దిగ్గజ కంపెనీలు




స్టాక్ మార్కెట్‌లో పబ్లిక్ ఇష్యూల సందడి కొనసాగుతూనే ఉంది. ఈ వారం సైతం పలు కంపెనీల ఐపీఓలు సబ్‌స్క్రిప్షన్ ప్రారంభిస్తున్నాయి. మొత్తం 5 ఐపీఓలు ఉండగా అన్నిలో మూడు మెయిన్ బోర్డు కేటగిరీ నుంచి రెండు ఎస్ఎంఈ సెగ్మెంట్ నుంచి ఉన్నాయి. ఆయా కంపెనీల సబ్‌స్క్రిప్షన్లు నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య జరగనున్నాయి. ఈ ఐదు కంపెనీలు మొత్తం కలిపి రూ.10,000 కోట్లకు పైగా సమీకరించే లక్ష్యంతో ఉన్నాయి. ఎడ్యుకేషన్, హరిత ఇంధనం నుంచి ఆటోమోటివ్ టెక్నాలజీ, ఫార్మా రంగాల వరకు ఈ కంపెనీలు విస్తరించి ఉన్నాయి. మెయిన్ బోర్డు నుంచి వస్తున్న ఎడ్‌టెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 11న మొదలై 13వ తేదీ వరకు కొనసాగుతుంది. షేర్ల ప్రైస్ బ్యాండ్ రూ.103-109గా నిర్ణయించారు. ఐపీఓ ద్వారా రూ.3480 కోట్లు సమీకరించనుంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈ రెండింటిలోనూ లిస్టింగ్ కానుంది. కోటక్ మహీంద్రా క్యాపిటల్ ఈ పబ్లిక్ ఇష్యూను నిర్వహిస్తోంది.ఆటోమోటివ్ సిస్టమ్స్ లీడర్ టెన్నెకో క్లీన్ ఎయిర్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.3,600 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఉంది. మొత్తంగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారానే షేర్లు విక్రయిస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 12న మొదలై 14వ తేదీ వరకు కొనసాగనుంది. ఒక్కో షేరుకు రూ.378-397గా నిర్ణయించారు. ఎమ్వీ ఫోటోవోల్టాయిక్ పవర్ కంపెనీ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.2900 కోట్లు సమీకరించనుంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 11న మొదలవుతోంది. నవంబర్ 13వ తేదీ వరకు కొనసాగుతుంది. ఒక్కో షేరుకు రూ.206-217గా నిర్ణయించారు. ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తున్న ప్రముఖ కంపెనీల్లోమహామాయ లైఫ్ సైన్సెస్ ఐపీఓ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 11న ఓపెన్ అవుతోంది. నవంబర్ 13వ తేదీ వరకు అందుబాటులో ఉంది. ఈ పబ్లిక్ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ రూ.108-114గా నిర్ణయించారు. ఈ ఐపీఓ ద్వారా రూ.70.44 కోట్లు సమీకరించనుంది. టెక్ సొల్యూషన్స్ సేవల సంస్థ వర్క్ మేట్స్ కోర్ 2 క్లౌడ్ సొల్యూషన్ సంస్థ ఈ వారం ఎస్ఎంఈ నుంచి వస్తున్న మరో ఐపీఓ. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.69.84 కోట్లు సమీకరించనుంది. ఇక సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 11న మొదలై 13వ తేదీ వరకు కొనసాగుతుంది. ఒక్కో షేరు ధర రూ.200-204గా నిర్ణయించారు.




## అదానీ చేతికి జైప్రకాశ్ అసోసియేట్స్!

జైప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్ (జేఏఎల్)ను దివాలా పరిష్కార ప్రక్రియ ద్వారా కొనుగోలు చేయడంలో విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచే అవకాశం అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయిదేళ్లలో చెల్లింపులు చేస్తామని వేదాంత బిడ్ వేయగా.. రెండేళ్లలోనే కొనుగోలు మొత్తాన్ని చెల్లిస్తామనే అదానీ ఆఫర్ మెరుగ్గా ఉందని చెబుతున్నారు. వాస్తవానికి సెప్టెంబరు ప్రారంభంలో, జేఏఎల్ రుణదాతలు నిర్వహించిన వేలంలో రూ.12,505 కోట్ల నికర ప్రస్తుత విలువ (ఎన్‌పీవీ) ఆఫర్‌తో వేదాంతా గ్రూప్ ముందు నిలిచింది. తదుపరి వేదాంతాతో పాటు జేఏఎల్ కోసం పోటీపడిన అదానీ, దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్, జిందాల్ పవర్ లిమిటెడ్, పీఎన్‌సీ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్‌తోనూ రుణదాతలు చర్చలు జరిపి, బిడ్ విలువ పెంచాలని కోరారు. అక్టోబరు 14న ఈ సంస్థలన్నీ సీలు చేసిన కవర్లలో కొత్తగా పరిష్కార ప్రణాళికలు సమర్పించాయి. వీటిపై చర్చించడానికి, సాధ్యాసాధ్యాలు అంచనా వేయడానికి జేఏఎల్ రుణదాతల కమిటీ (సీఓసీ) గత వారం సమావేశమైంది. మూల్యాంకనం తర్వాత అదానీ ఎంటర్‌ప్రైజెస్ పరిష్కార ప్రణాళికకు అత్యధిక స్కోరు ఇచ్చినట్లు సమాచారం. ఆ తర్వాత దాల్మియా సిమెంట్ (భారత్), వేదాంతా లిమిటెడ్ ఈ రేసులో ఉన్నాయని తెలుస్తోంది. వచ్చే రెండు వారాల్లో పరిష్కార ప్రణాళికను సీఓసీ ఓటింగ్‌కు పెట్టే అవకాశాలున్నాయి. రుణదాతలకు రెండేళ్లలోపు చెల్లింపులు చేస్తామని ఆఫర్ ఇచ్చిన అదానీ గ్రూప్, విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.

## పీపీఎఫ్, సుకన్య సమృద్ధి సహా బెస్ట్ పోస్టాఫీస్ స్కీమ్స్




సంప్రదాయ పెట్టుబడిదారులు పెద్దగా రిస్క్ కోరుకోరు. ఎలాంటి రిస్క్ లేకుండా గ్యారెంటీ రిటర్న్స్ అందించే పెట్టుబడి పథకాలను ఎంచుకుంటారు. ఇక్కడ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పాటు పోస్టాఫీస్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ వంటివి ఉంటాయి. ఇక్కడ నిర్దిష్ట పెట్టుబడి ప్రకారం.. నిర్ణీత కాల వ్యవధికి కచ్చితమైన రిటర్న్స్ అందుకోవచ్చు. ఎలాంటి రిస్క్ ఉండదు. చాలా చిన్న మొత్తాల్లో కూడా ఇక్కడ ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. వీటిల్లో వార్షిక ప్రాతిపదికన 7-8 శాతం మధ్య వడ్డీ రేట్లు ఉన్నాయి. వీటిల్లో నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ నుంచి పీపీఎఫ్ (పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్), సుకన్య సమృద్ధి అకౌంట్, సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్ వంటివి బాగా ఆదరణ పొందాయి. పీపీఎఫ్- ఇందులో ప్రస్తుతం వడ్డీ రేటు వార్షిక ప్రాతిపదికన 7.10 శాతంగా ఉంది. ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 నుంచి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. ఇక్కడ ఏడాదిలో ఒకేసారి లేదా ఇన్‌స్టాల్‌మెంట్లలో చెల్లించొచ్చు. ఇక్కడ పాత పన్ను విధానంలో ట్రిపుల్ టాక్స్ బెనిఫిట్స్ ఉంటాయి. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ రాబడిపై టాక్స్ వర్తించదు. వరుసగా 15 ఏళ్లు ఇందులో ఇన్వెస్ట్ చేయాలి. సుకన్య సమృద్ధి యోజన- ఇందులో వడ్డీ రేటు 8.20 శాతంగా ఉంది. కనీసం ఆర్థిక సంవత్సరంలో రూ. 250 నుంచి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు పెట్టొచ్చు. ఇక్కడ కూడా పన్ను ప్రయోజనాలు పొందొచ్చు. ఇది ఆడపిల్లల కోసమే ఉద్దేశించింది. పాప వయసు పదేళ్లలోపే ఇందులో చేరాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా వరుసగా 15 ఏళ్లు డబ్బులు కట్టాలి. కిసాన్ వికాస్ పత్ర- ఇక్కడ వడ్డీ రేటు 7.5 శాతంగా ఉంది. 115 నెలల్లో పెట్టుబడి కచ్చితంగా డబుల్ అవుతుంది. కనీసం రూ. 1000 నుంచి ఇన్వెస్ట్ చేయొచ్చు. గరిష్ట పరిమితి లేదు. మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ వడ్డీ రేటు 7.50 శాతంగా ఉంది. ఇక్కడ కనీసం రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఇక్కడ టెన్యూర్ 2 సంవత్సరాలుగా ఉంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్- ఇందులో వడ్డీ రేటు 7.7 శాతంగా ఉంది. ఇక్కడ కూడా గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. ఇక్కడ ఐదేళ్ల టెన్యూర్ ఉంటుంది.నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్ అకౌంట్- ఇక్కడ వడ్డీ రేట్లు వార్షిక ప్రాతిపదికన 6.9 శాతం నుంచి 7.5 శాతంగా ఉన్నాయి. గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. ఇక్కడ 1, 2, 3, 5 సంవత్సరాల పరిమితితో ఉంటాయి. సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్ విషయానికి వస్తే వడ్డీ రేట్లు 8.20 శాతంగా ఉన్నాయి. ఇక్కడ కనీసం రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 30 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. ఇక్కడ కూడా ఐదేళ్ల పరిమితి ఉంటుంది. నిర్దిష్ట వడ్డీ రేటు ప్రకారం.. ప్రతి 3 నెలలకు ఓసారి వడ్డీ వస్తుంది. 60 ఏళ్లు పైబడిన వారు ఇందులో చేరేందుకు అర్హులు.

## నిఫ్టీ 25,600కు రికవరీ అవ్వచ్చొ




ఈ వారం స్టాక్ మార్కెట్లు సానుకూల ధోరణితో, పరిమిత శ్రేణిలో కదలాడొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నిఫ్టీ-50 సూచీ 25,500-25,600 స్థాయులకు రికవరీ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. 'ఈవారం 25,300-25,800 స్థాయిలో నిఫ్టీ కదలాడొచ్చు. ప్రస్తుత స్థాయులు కొనుగోళ్లకు ఆకర్షణీయంగా ఉన్నాయ'ని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. '50 రోజుల చలన సగటు కంటే దిగువన ట్రేడింగ్ అవుతుండడంతో, స్వల్పకాలంలో బలహీనతలు కనిపిస్తున్నాయి. నిఫ్టీ 25,600 నిరోధ స్థాయి దిగువన చలించినంత కాలం.. పెరిగినపుడల్లా విక్రయించే వ్యూహాన్ని అనుసరించొచ్చ'ని అంటున్నారు. నిఫ్టీ-50 కంపెనీల్లో బజాజ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ ఫలితాలు సోమవారం వెలువడనున్నాయి. దేశీయంగా ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పరిణామాలూ ప్రభావం చూపొచ్చు. విదేశీ పోర్టుఫోలియో మదుపర్లు (ఎఫ్‌పీఐ) అక్టోబరులో రూ.14,610 కోట్ల నికర కొనుగోళ్లు జరిపినా, ఈ నెలలో ఇప్పటికే రూ.12,569 కోట్ల విక్రయాలు జరిపారు. జనవరి నుంచి చూస్తే, ఎఫ్‌పీఐలు రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఉపసంహరించినట్లు అయ్యింది.

## ఒలెక్ట్రాకు రూ.49.5 కోట్ల లాభాలు




ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓజీఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 4.2 శాతం వృద్ధితో రూ.49.5 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.47.6 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2025-26 క్యూ2 ఫలితాలకు ఆ కంపెనీ బోర్డు శనివారం ఆమోదం తెలిపింది. ఈ త్రైమాసికంలో ఒలెక్ట్రా రెవెన్యూ 25.4 శాతం పెరిగి రూ.657 కోట్లకు చేరింది. 2024-25 ఇదే త్రైమాసికంలో రూ.524 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. అయితే మార్జిన్లు మాత్రం 15.5 శాతం నుంచి 13.6 శాతానికి తగ్గాయి. గడిచిన క్యూ2లో 375 వాహనాలను డెలివరీ చేసి నూతన మైలు రాయిని సాధించినట్లు ఒలెక్ట్రా తెలిపింది. ఇప్పటివరకు 3254 వాహనాలు డెలివరీ చేయటంతో పాటు 9818 వాహనాల ఆర్డర్ బుక్‌తో భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాది వేసుకుంది. 'ఒక త్రైమాసికంలో అత్యధికంగా 375 ఎలక్ట్రిక్ వాహనాలు, అందులో 25 ఎలక్ట్రిక్ టిప్పర్లు విజయవంతంగా డెలివరీ చేయడం మాకు గర్వ కారణం. ఆపరేషనల్ సామర్థ్యంపై ఫోకస్ పెట్టడం ద్వారా ఆదాయంలో, లాభంలో గణనీయమైన వృద్ధి సాధించాము. భారతదేశంలో తొలిసారిగా బ్లేడ్ బ్యాటరీ ప్యాక్ సర్టిఫికేషన్ సాధించినందుకు సంతోషిస్తున్నాము.' ' అని ఒలెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్ బాబు పేర్కొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## వెల్లుల్లి రెబ్బలు తింటే పుష్కలమైన ఆరోగ్యం..!



వెల్లుల్లి ఆరోగ్యానికి ఒక సూపర్ ఫుడ్‌గా పరిగణిస్తారు. ఇది ప్రతి ఇంట్లోనూ తప్పనిసరిగా ఉపయోగించే ముఖ్యమైన సుగంధ ద్రవ్యం. పోషకాలు, ఔషధ గుణాలు సమృద్ధిగా ఉన్న వెల్లుల్లిని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, జీర్ణ ఆరోగ్యం, ఎముకల ఆరోగ్యంతో పాటు పూర్తి శరీరాన్ని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల శరీరానికి రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. వెల్లుల్లి ప్రతి భారతీయ వంటగదిలో కనిపించే ఒక సాధారణ కూరగాయ. వంటకాల రుచిని పెంచడానికి దీనిని వంటకాల్లో వాడుతుంటారు.

దీనిని గ్రేవీలలో కూడా ఉపయోగిస్తారు. కానీ, వెల్లుల్లిలో ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయని మీకు తెలుసా? ఇందులో విటమిన్ బి6, విటమిన్ సి, మాంగనీస్, సెలీనియం, ఫైబర్ ఉన్నాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే, ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల శరీరానికి రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. వెల్లుల్లి ఒక దివ్యౌషధం. మీరు దానిని ప్రతిరోజూ తినాలి. ఇది రుచికరమైనది, ఔషధం రెండూ విధాలుగా పనిచేస్తుంది. వెల్లుల్లి తినటం వల్ల మీరు ఎప్పుడూ అనారోగ్యానికి గురికాకుండా ఉంటారు. వెల్లుల్లికి మందులు లేకుండానే రోగనిరోధక శక్తిని బలోపేతం చేసే శక్తి ఉంది. వెల్లుల్లి గుండె జబ్బులను నివారించగల చెడు కొలెస్ట్రాల్‌ను కూడా బయటకు పంపడంలో సహాయపడుతుంది. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి – ప్రతిరోజూ 2 నుండి 3 వెల్లుల్లి రెబ్బలు పచ్చిగా తినడం వల్ల మీ శరీరం రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది – వెల్లుల్లిని క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇది మీ గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడం – వెల్లుల్లిలో కొవ్వును కాల్చడానికి సహాయపడే అనేక సమ్మేళనాలు ఉన్నాయి. ఇది మన జీవక్రియను కూడా పెంచుతుంది. కాబట్టి, వెల్లుల్లిని తీసుకోవాలి. జీర్ణక్రియను మెరుగుపరచండి– ఎవరికైనా మలబద్ధకం, అజీర్ణం లేదా గ్యాస్ సమస్య ఉంటే వారు రోజూ వెల్లుల్లి తినాలి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినాలి. తొక్క తీసి 2 నుండి 3 పచ్చి వెల్లుల్లి రెబ్బలు నమిలి తినేయాలి. ఆ తర్వాత ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగొచ్చు. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు వెల్లుల్లిని తేనెలో ముంచి తినాలి.



## వాల్‌నట్స్ ఆహారంలో యాడ్ చేసుకుంటే.. ఆ సమస్యలపై నో వర్రీ..

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఆహారాల్లో వాల్‌నట్స్ కూడా ఒకటి. వాల్‌నట్స్‌ను నిత్యం ఆరోగ్యంలో భాగం చేసుకుంటే చెడు కొలెస్ట్రాల్‌కు అడ్డుకట్ట వేయవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. దాదాపు 600కిపైగా మందిని పరిగణలోకి తీసుకొని మరీ శాస్త్రవేత్తలు ఈ నిర్ణయానికి వచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఆహారాల్లో వాల్‌నట్స్ కూడా ఒకటి. వాల్‌నట్స్‌ను నిత్యం ఆరోగ్యంలో భాగం చేసుకుంటే చెడు కొలెస్ట్రాల్‌కు అడ్డుకట్ట వేయవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. దాదాపు 600కిపైగా మందిని పరిగణలోకి తీసుకొని మరీ శాస్త్రవేత్తలు ఈ నిర్ణయానికి వచ్చారు. వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనందరికీ తెలిసిందే. ఆరోగ్య నిపుణులు కూడా వాల్‌నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోమని సూచిస్తుంటారు. తాజాగా ఈ విషయాన్ని మరోసారి రుజువు చేశారు స్పెయిన్‌కు చెందిన డి బార్సిలోనా పరిశోధకులు. సుమారు 628 మందిని పరిగణలోకి తీసుకొని మరీ శాస్త్రవేత్తలు ఈ నిర్ణయానికి వచ్చారు. ప్రతిరోజూ అరకప్పు వాల్‌నట్స్‌ను తీసుకోవడం ద్వారా చెడు కొలెస్ట్రాల్‌కు చెక్‌పెడుతూ గుండె ఆరోగ్యాన్ని బాగు చేస్తుందని పరిశోధనల్లో తేలింది. వాల్‌నట్స్‌ను నిత్యం ఆహారంలో భాగం చేసుకున్న వారిలో కొలస్ట్రాల్ స్థాయిలు 8.5 శాతం తగ్గినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అమెరికన్ హార్ట్ అసోషియేషన్ ప్రకారం వాల్‌నట్స్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. సాధారణంగా ఇది చేపలలో లభిస్తుంది. ఇది కూడా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీంతో ఎలాంటి గుండె సంబంధిత సమస్యలు రావు. వాల్‌నట్స్ హృదయానికే కాకుండా మెదడు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా గర్భిణీలు వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల పుట్టబోయే చిన్నారి మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు.

## బొప్పాయి గింజలు తింటున్నారా..?

బొప్పాయి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన ఆహారం. పోషకాలకు శక్తివంతమైన ఇది శరీరానికి అవసరమైన పోషకాలను తిరిగి నింపడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయిలో ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర పోషక లోపాలను పూరించడానికి సహాయపడతాయి. బొప్పాయిలోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. శరీర పనితీరును సరైన రీతిలో నిర్వహిస్తుంది. అయితే, బొప్పాయి మాదిరిగానే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కానీ, మనం బొప్పాయి తిన్న తర్వాత విత్తనాలను పారేస్తాము. మీరు పారేస్తున్న బొప్పాయి గింజలు కేవలం వ్యర్థ పదార్థాలు మాత్రమే కాదు.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని మీకు తెలుసా?మీరు మాంసాహారం తినకపోతే ఈ విత్తనాలు మీ శరీరంలోని ప్రోటీన్ లోపాన్ని పూరించడంలో సహాయపడతాయి. ఈ విత్తనాలను తినడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. వాటిలో ఫైబర్, పపైన్, కార్పైన్ వంటి జీర్ణ ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి సరైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తాయి. బొప్పాయి విత్తనాలలో ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ విత్తనాలలో ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి అవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. బొప్పాయి గింజల్లో మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఆరోగ్యానికి అవసరమైన వివిధ అమైనో ఆమ్లాలు కూడా వీటిలో ఉంటాయి. బొప్పాయి గింజల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుతుంది. మీరు ఈ విత్తనాలను కూడా తినాలి. బొప్పాయి గింజల్లో యాంటీ–ఆక్సిడెంట్లు, విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మం, జుట్టు సంబంధిత సమస్యలను దూరం చేయడంలో దివ్యౌషధంగా పనిచేస్తుంది. బొప్పాయి గింజలు తీసుకుంటే ఊబకాయ సమస్య తగ్గుతుంది.

ఈ గింజల నీటిని పరగడపున తాగితే నడుము చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. కడుపు నిండిన భావన కలిగిస్తుంది. దీని వల్ల జీర్ణశక్తి, జీవక్రియకి మంచిది. మొత్తం బరువుని కంట్రోల్ చేయడంలో తోడ్పడుతుంది.



## బాదం నుండి పిస్తా వరకు.. ఇలా తీసుకుంటేనే మేలు..


డ్రై ఫ్రూట్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి మన ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తాయి. వీటిని రోజూ తినడం వల్ల గుండె, మెదడు, ఎముకలు బలపడటమే కాకుండా, చర్మం, జుట్టు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. కానీ వాటిని తినేటప్పుడు వాటి పరిమాణాలను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యమని చాలా మందికి తెలియదు. ఆరోగ్యంగా ఉండటానికి, పోషకమైన ఆహారాన్ని తినడం మాత్రమే సరిపోదు. వాటిని సరైన పరిమాణంలో తీసుకోవడం ఎంతో ముఖ్యం. డ్రై ఫ్రూట్స్‌కు కూడా ఇది వర్తిస్తుంది. వాటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయి.



అయితే వీటిని ఎక్కువగా తినడం వల్ల కొన్ని సార్లు బరువు పెరగవచ్చు.. అలాగే తక్కువగా తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవచ్చు. కాబట్టి సరైన పరిమాణంలో తీసుకోవడం ముఖ్యం. బాదం: బాదం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. రోజూ 4 నుండి 7 బాదంపప్పులను రాత్రిపూట నీటిలో నానబెట్టి ఉదయం తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వాటిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫైబర్, ప్రోటీన్, ఒమేగా–3 పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెరను నియంత్రిస్తాయి, బరువును నియంత్రనలో ఉంచుతాయి. నానబెట్టిన బాదంపప్పుల చర్మం సులభంగా ఒలిచిపోతుంది, దీని వలన శరీరం వాటి పోషకాలన్నింటినీ పూర్తిగా గ్రహిస్తుంది.

వాల్నట్: వాల్‌నట్స్ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వాటిలో ఒమేగా–3 కొవ్వులు ఉంటాయి, ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. 3–4 వాల్‌నట్‌లను రాత్రిపూట నానబెట్టి ఉదయం తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది, రక్తపోటు, మధుమేహం, బరువును నియంత్రించవచ్చు. ఎండుద్రాక్ష : ఎండుద్రాక్ష అంటే వీటిని ఎండలో లేదా డీహైడ్రేటర్‌లో ఎండబెట్టవచ్చు. వాటిని పచ్చిగా కూడా తినవచ్చు లేదా నీటిలో నానబెట్టి పాలు, పెరుగు, సలాడ్‌లు లేదా గ్రానోలాలో కలిపి తీసుకోవచ్చు. ఎండుద్రాక్షలో ఫైబర్, ఇనుము, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ప్రతిరోజూ 40%–%60 గ్రాముల ఎండుద్రాక్ష తినడం వల్ల శక్తి స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. అలాగే మీ జుట్టు, ముఖానికి సహజమైన మెరుపును జోడిస్తుంది. పిస్తాపప్పు : పిస్తాపప్పులు రుచికరంగా, ఆరోగ్యకరంగా ఉంటాయి. వాటిలో యాంటీఆక్సిడెంట్లు, ప్రోటీన్, బరువు తగ్గడానికి, మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడే అనేక ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి . మీరు రోజుకు 25%–%30 పిస్తాపప్పులను స్నాక్‌గా తినవచ్చు. జీడిపప్పు: జీడిపప్పులో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. వీటిని పచ్చిగా లేదా తేలికగా వేయించి తినవచ్చు అలాగే పండ్ల సలాడ్‌లు, డెజర్ట్‌లు లేదా వివిధ రకాల వంటకాల్లో కూడా ఉపయోగించవచ్చు. జీడిపప్పులు మంచి శక్తికి మూలం, ఇవి ఎముకలు, మెదడు, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. రోజుకు 12 నుండి 15 జీడిపప్పులు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది.

## ఉదయాన్నే బ్లాక్ కాఫీ తాగుతున్నారా ?



చాలా మంది తమ రోజును కాఫీతో ప్రారంభిస్తారు. కాఫీ తాగడం వల్ల ఉదయం ఉత్సాహంగా ఉంటారు. అన్ని రకాల కాఫీలలో బ్లాక్ కాఫీ అత్యంత ప్రయోజనకరంగా పనిచేస్తుంది. కెఫిన్‌తో పాటు, ఆరోగ్యానికి ప్రయోజనకరంగా భావించే అనేక ఇతర పదార్థాలు ఇందులో ఉన్నాయి. బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయ కొవ్వు తగ్గుతుందని, కాలేయ పనితీరు పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మీరు దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించాలనుకుంటే బ్లాక్ కాఫీ తాగడం ప్రారంభించవచ్చు. బ్లాక్ కాఫీ మీ ఆయుష్షును పెంచుతుందని ఒక అధ్యయనం వెల్లడించింది. కాఫీ వినియోగం, మరణాల తగ్గింపు మధ్య బలమైన సంబంధం కనుగొనబడింది. చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగడం వల్ల మరణ ప్రమాదం తగ్గుతుందని తేలింది. ప్రతిరోజూ 1 నుండి 2 కప్పుల కెఫిన్ కలిగిన కాఫీ తాగేవారికి అన్ని కారణాల వల్ల మరణాల ప్రమాదం, గుండె జబ్బుల వల్ల మరణించే ప్రమాదం తక్కువగా ఉంటుంది. దీని అర్థం బ్లాక్ కాఫీ మీ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో, మీ ఆయుష్షను పెంచడంలో సహాయపడుతుంది. బ్లాక్ కాఫీ తాగడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు ఉంటే మాత్రం కాఫీ ఎక్కువగా తాగొద్దు. కొలెస్ట్రాల్‌ఉదయం ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగితే కొవ్వు కరుగుతుంది. చెడు కొలెస్ట్రాల్ ఉన్నవారు ప్రతిరోజూ ఉదయం బ్లాక్ కాఫీ తాగడం మంచిది. బ్లాక్ కాఫీ శరీరంలో మెటాబలిజం రేటును పెంచుతుంది. తద్వారా కేలరీల ఖర్చు పెరిగి సులువుగా బరువు తగ్గుతారు. అందుకే బరువు తగ్గాలంటే ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం మేలు. బ్లాక్ కాఫీ తాగడం వల్ల నాడీ వ్యవస్థ ఉత్తేజితం అవుతుంది. తద్వారా శరీరంలో శక్తి స్థాయి పెరుగుతుంది. రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంటారు. రోజూ పరిమిత మోతాదులో బ్లాక్ కాఫీ తాగితే హృదయ సమస్యలు ఉండవు. గుండె నాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. బ్లాక్ కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ సమస్యలు నివారిస్తాయి. బ్లాక్ కాఫీ తాగడం వల్ల మూడ్ బాగుంటుంది. ఉత్సాహంగా రోజును ప్రారంభించవచ్చు. చికాకు, ఆందోళన వంటి సమస్యలు ఉండవు. బ్లాక్ కాఫీ లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడం కోసం ఈ బ్లాక్ కాఫీ తాగడం మేలు. ఉదయాన్నే బ్లాక్ కాఫీ తాగితే మెదడు పనితీరు మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి బాగుంటుంది. మతిమరుపు రాకుండా కాపాడుకోవచ్చు.

## ద్రాక్షపండ్లు అతిగా తినేస్తే.. అనారోగ్యాన్ని వెంట పెట్టుకున్నట్టే..

ద్రాక్ష తినడం వల్ల శరీరానికి అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి. ద్రాక్ష ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అయితే ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల అనేక నష్టాలు కూడా కలుగుతాయని మీకు తెలుసా. ద్రాక్ష చాలా తియ్యగా ఉంటుంది. ఎక్కువ తింటే కిడ్నీ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, మీరు ద్రాక్షను పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. బరువు పెరుగుతుంది– ద్రాక్ష పండ్లను ఎక్కువగా తినడం వల్ల ఊబకాయం పెరుగుతుంది. ద్రాక్ష చాలా తియ్యగా ఉంటుంది. ఇందులో కేలరీల పరిమాణం చాలా ఎక్కువ. అధిక కేలరీల తీసుకోవడం బరువు పెరగడానికి దారితీస్తుంది. విటమిన్–కె, థయామిన్, ప్రొటీన్, కొవ్వు, పీచు, కాపర్ ద్రాక్షలో ఉంటాయి. ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంది. విరేచనాలు– తమకు అవసరమైన దానికంటే ఎక్కువ ద్రాక్షను తినే వ్యక్తులు, విరేచనాలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ద్రాక్ష తియ్యగా ఉండటం వల్ల కడుపు సమస్యలు వస్తాయి. అందుకే కడుపుబ్బరం వచ్చినప్పుడు ద్రాక్షను ఎక్కువ మోతాదులో తీసుకోకూడదని అంటారు. కిడ్నీ సమస్యలు– మధుమేహం, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ద్రాక్షను ఎక్కువగా తినకూడదు. ఇది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. డయాబెటిక్ రోగి రక్తంలో చక్కెర స్థాయి పెరగడం ప్రారంభమవుతుంది. ద్రాక్షను ఎక్కువ పరిమాణంలో తినడం వల్ల మూత్రపిండాలు, మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అలర్జీ సమస్య– ద్రాక్షపండ్లను ఎక్కువగా తినేవారికి చేతులు, కాళ్లలో కూడా అలర్జీ సమస్య ఉండవచ్చు. ద్రాక్షలో ద్రవ ప్రోటీన్ బదిలీ ఉంది. ఇది అలెర్జీ సమస్యలను కలిగిస్తుంది. దీని వల్ల ముఖంపై దురద, దద్దుర్లు, వాపులు వస్తాయి. ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల కూడా అనాఫిలాక్సిస్ వస్తుంది. గర్భధారణలో ఇబ్బందులు– ద్రాక్షలో పాలీఫెనాల్ అనే మూలకం ఉంటుంది. దీని కారణంగా, పుట్టబోయే బిడ్డలో ప్యాంక్రియాటిక్ సమస్యలు కనిపిస్తాయి. గర్భధారణ సమయంలో ద్రాక్షను ఎక్కువగా తినడం వల్ల గర్భధారణ మధుమేహం వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది.



# సినిమా




## భగవంత్ కేసరి పోలికలు ఉన్నాయే



రాజకీయ రంగప్రవేశానికి ముందు తన చివరి సినిమాగా విజయ్ ప్రకటించుకున్న జన నాయకుడు నుంచి మొదటి ఆడియో సింగల్ వచ్చేసింది. తెలుగు డబ్బింగ్ ఇంకా అవ్వలేదు కాబట్టి ప్రస్తుతానికి తమిళ వర్షన్ రిలీజ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ తనదైన స్టైల్ లో అభిమానులు ఊగిపోయే రేంజ్ లో ట్యూన్ ఇచ్చాడు. సాధారణ ప్రేక్షకులకు ఎలా అనిపిస్తుందనేది ఇంకొద్ది గంటలు ఆగితే క్లారిటీ వస్తుంది. ఈ మధ్య తన స్థాయి పాటలు ఇవ్వలేకపోతున్నాడని అనిరుధ్ మీద కామెంట్స్ ఉన్నాయి. కూలిలో కూడా మౌనికా ఒకటే క్లిక్ అయ్యింది. సో ఇప్పుడు జన నాయకుడు మీద అంచనాలతో పాటు ఒత్తిడి కూడా ఉంటుంది. పాట ఎలా ఉందనేది కాసేపు పక్కనపెడితే జన నాయకుడు ఎంతో కొంత భగవంత్ కేసరి రీమేకనే ప్రచారం నెలల నుంచి జరుగుతూనే ఉంది. సంక్రాంతికి వస్తున్నాం ఈవెంట్ లో నటుడు వీటి గణేష్ ఇదే విషయాన్ని నొక్కి చెబితే అనిల్ రావిపూడి మధ్యలో అడ్డుపడి ఏదో మేనేజ్ చేశాడు. ఇప్పుడీ సాంగ్ లో విజయ్, పూజా హెగ్డే, మమిత బైజు డాన్స్ చేయడం చూస్తుంటే బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, శ్రీలీల గుర్తుకు రావడంలో ఎంత మాత్రం ఆశ్చర్యం లేదు. ఆ మధ్య వదిలిన టీజర్ లో విజయ్ ని పోలీస్ ఆఫీసర్ గెటప్ లో చూపించడం ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటే ఒక్కొక్క లింకు కనెక్ట్ అవుతుంది. ఇన్ సైడ్ టాక్ అయితే భగవంత్ కేసరిలోని కేవలం మెయిన్ పాయింట్ మాత్రమే తీసుకుని దర్శకుడు హెచ్ వినోత్ చాలా మార్పులు చేశాడట. వర్తమాన రాజకీయాలకు అనుగుణంగా పొలిటికల్ టచ్ కూడా ఇచ్చారని కోలీవుడ్ టాక్. ఒకవేళ అదే నిజమైతే విజయ్ చివరి సినిమాకు స్టోరీ లైన్ ఇచ్చిన ఘనత రావిపూడికి దక్కుతుంది. ఈ గాసిప్స్ లో ఎంతమేరకు వాస్తవం ఉందొ తేలాలంటే జనవరి 9 దాకా ఆగాల్సిందే. వాయిదా వార్తలు తిరుగుతున్న నేపథ్యంలో టీమ్ వాటికీ చెక్ పెడుతూ పోస్టర్లతో పాటు పాటలో కూడా రిలీజ్ డేట్ ని మళ్ళీ ఖరారు చేసింది. సో ప్రభాస్ రాజా సాబ్ తో ఫేస్ టు ఫేస్ క్లాష్ కు రంగం సిద్ధమైనట్టే.

## జాన్వీ కపూర్ నుంచి వాటినెలా ఆశిస్తారు



సోషల్ మీడియాలో ఆసక్తికరమైన ఒక డిబేట్ జరుగుతోంది. అతిలోకసుందరి శ్రీదేవి వారసురాలు జాన్వీ కపూర్ కు తెలుగులో గ్లామర్ హీరోయిన్ పాత్రలే ఇస్తున్నారని, దేవర పెద్దిలో ఎక్కువ స్కిన్ షోనే కనిపించిందని, ఇలా అయితే తనలో బెస్ట్ నటిని చూసే అవకాశం ఎలా దక్కుతుందని ఒక వర్గం చర్చిస్తోంది. అయితే ఇక్కడో ముఖ్యమైన లాజిక్ మిస్సవుతున్నారు. ఇప్పటి జనరేషన్ జాన్వీని ప్రత్యేకంగా పెర్ఫార్మన్స్ కోసం చూడాలనుకోవడం లేదు. ఎందుకంటే టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించేటప్పుడు అలాంటి స్కోప్ అరుదుగా దక్కుతుంది. అందుకే రష్మిక మందన్న గర్ల్ ఫ్రెండ్ లాంటి స్టోరీ ఓరియెంటెడ్ మూవీ చేసింది.కానీ జాన్వీ కపూర్ కు సౌత్ లో అలా సాధ్యం కాదు. ఆ మాటకొస్తే తన నటనను ఋజువు చేసుకునే సినిమాలు ఆమె హిందీలో చాలానే చేసింది. గుంజన్ సక్సేనా, మిలి లాంటివి క్రిటిక్స్ ని మెప్పించాయి కానీ కమర్షియల్ గా ఫెయిల్యూర్ గానే నిలిచాయి. కొన్ని ఓటిటిలో నేరుగా రిలీజైనా దర్శకత్వ లోపాల వల్ల నెగటివ్ ఫీడ్ బ్యాక్ తెచ్చుకున్నాయి. అక్కడే చూడనప్పుడు తెలుగులో తన నటనను ఆవిష్కరించడం కోసం డబ్బులు పెట్టే నిర్మాతలు ఎక్కడి నుంచి వస్తారు. అసలు సమస్య తల్లి శ్రీదేవితో పోల్చడం దగ్గర వస్తోంది. కానీ అప్పటి ఇప్పటి పరిస్థితులకు నక్కకు నాగలోకంకు ఉన్నంత తేడా ఉంది. రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ లాంటి టాప్ స్టార్స్ పక్కన జోడిగా నటిస్తున్నప్పుడు ఇంత కన్నా లెన్త్, స్కోప్ దొరకదు. అంతెందుకు ఆర్ఆర్ఆర్ లో అలియా భట్ ఎంతసేపు కనిపిస్తుందని టైం కౌంట్ చేస్తే మహా అయితే పావు గంట దాటదు. కానీ అది రాజమౌళి మూవీ కాబట్టి ఈ క్యాలికులేషన్లు పని చేయవు. అందరూ జక్కన్నలు కారుగా.


అందుకే జాన్వీ కపూర్ నుంచి ఇప్పటికైతే పెర్ఫార్మన్స్ గట్రా ఆశించకుండా చూసి ఎంజాయ్ చేయడమొకటే ఫ్యాన్స్ చేయగలిగింది. భవిష్యత్తులో ఎవరైనా దర్శక నిర్మాతలు తనను సోలో లీడ్ గా పెట్టి ఏదైనా కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మూవీ తీసే ధైర్యం చేస్తే అప్పుడా కోరిక తీరుతుంది.

## మిమ్మల్ని బాధపెట్టి ఉంటే క్షమించండి..



మెగాస్టార్ చిరంజీవికి వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ క్షమాపణలు చెప్పారు. వర్మ దర్శకత్వంలో నాగార్జున హీరోగా నటించిన ఒకప్పటి చార్ట్ బస్టర్ సినిమా శివ రీరిలీజ్ కు సిద్ధమైంది. ఈ నెల 14వ తేదీ నుండి ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిరంజీవి సినిమా చూడాలని చెబుతూ ఓ వీడియోను విడుదల చేశారు. అందులో.. తెలుగు సినిమాల్లో ట్రెండ్ సెట్టర్ సినిమా శివ అన్నారు. కొత్త ఒరవడికి ఈ సినిమా నాందిపలికిందన్నారు. ఇప్పటికీ మర్చిపోలేని కల్ట్ సీన్స్ సినిమాలో ఉన్నాయన్నారు. నాగార్జున ఈ సినిమాలో అద్భుతంగా నటించారని అన్నారు. అమల కూడా సినిమాలో అద్భుత నటనతో ఆకట్టుకోవాలన్నారు. జెన్ జీ కచ్చితంగా చూడాల్సిన సినిమా అని ప్రశంసలు కురిపించారు. అంతే కాకుండా రామ్ గోపాల్ వర్మ సినిమాలో హీరోను చూపించడమైనా, కెమెరా యాంగిల్స్ అయినా అద్భుతం అని చెప్పారు. ఆ వర్మ తెలుగు సినిమాకు భవిష్యత్ అనిపించిందని అన్నారు. చిత్రయూనిట్ మొత్తానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇక చిరంజీవి ప్రశంసలు కురిపించడంపై వర్మ ఎక్స్ లో స్పందించారు. చిరుకు కృతజ్ఞతలు చెబుతూ.. అనుకోకుండా మిమ్మల్ని బాధపెట్టి ఉంటే క్షమించాలని కోరారు.

## నన్ను టార్గెట్ చేసి పరువు తీస్తున్నారు..



కొంతమంది ఆకతాయిలు సెలబ్రిటీలతు టార్గెట్ చేస్తూ మార్ఫింగ్ ఫొటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. స్టార్ హీరోల కానుంచి హీరోయిన్ల వరకు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇటీవల చిరంజీవి కూడా మార్ఫింగ్ ఫొటోలతో ఇబ్బంది పడ్డారు. తాజాగా, ఇప్పుడు ఓ యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ కు సంబంధించిన మార్ఫింగ్ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. అయితే ఇందులో షాకింగ్ ట్విస్ట్ ఒకటి ఉంది. ఇన్నాళ్లు ఇలా చేస్తుంది.. అబ్బాయిలే అని అంతా అనుకున్నారు. కానీ అనుపమ ఫొటోలను మార్ఫింగ్ చేసి వైరల్ చేసింది మాత్రం ఓ 20 ఏళ్ల అమ్మాయి అని తెలిసి అంతా భయపడిపోతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ అనుపమ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ నోట్ షేర్ చేసింది. "కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో నా పోస్టులు పెడుతున్నారు. ముందు పట్టించుకోలేదు. అయితే నా ఫొటోలను మార్ఫింగ్ చేసి ఏకంగా నా కుటుంబ సభ్యులతో నా స్నేహితులకు, సెలబ్రిటీలకు కూడా షేర్ చేశారని తెలుసుకుని చాలా బాధపడ్డాను. ఆపై ఎలాంటి ఆధారాలు లేకుండానే నా గురించి తప్పుడు సమాచారం వైరల్ చేస్తున్నారు. వాటిని చూసి ఎవరో కావాలనే టార్గెట్ చేసి చేస్తున్నారని తెలుసుకున్నాను. ఒకే వ్యక్తి చాలా అకౌంట్లతో ఈ సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు తెలిసింది. నేను ఏదైనా పోస్ట్ పెట్టినా తప్పుడు కామెంట్లు చేస్తున్నారు. అందుకే నేను కేరళ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాను. వాళ్ళు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చెపట్టారు. అందులో నిజాలు బయటకు వచ్చాయి. ఇదంతా చేసింది తమిళనాడులో ఓ 20 ఏళ్ల యువతి అని తెలిసి షాక్ అయ్యాను. తన భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఆమె వివరాలను ప్రపంచానికి చెప్పదలుచుకోలేదు. చట్టం తన పని తాను చూసుకుంటుందని వదిలేస్తున్నాను. యువత మేలుకోవాలనే ఈ విషయాన్ని చెబుతున్నా. చేతిలో ఫోన్, ఉందని సోషల్ మీడియా అకౌంట్ ఉందని ఒకరి పరువు తీసే హక్కు మీకు లేదు. ప్రజలు బాధ్యతాయుతంగా ఉండాలి. చట్టం అందరికీ సమానమే"అని రాసుకొచ్చింది. దీంతో ఈ విషయం తెలిసి యువతులు భయపడిపోతున్నారు.

## 'మోగ్లీ' టీజర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్..




ఎంతోమంది స్టార్ కిడ్స్ ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. మరికొందరు తమ టాలెంట్‌తో స్టార్స్‌గానూ ఎదిగారు. ఇక ఇటీవల యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. మొదటి ప్రాజెక్ట్ పెద్దగా మెప్పించలేదు. ప్రస్తుతం 'మోగ్లీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. తన రెండో ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఈ చిత్రానికి నేషనల్ అవార్డు విన్నర్ సందీప్ రాజ్(%ఝుఅఎవవజూ ఞుయి%) తెరకెక్కిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. ఇందులో సాక్షి సాగర్ మదోల్కర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వైవా హర్ష కీలక పాత్రలో నటిస్తున్న ఈ మూవీకి కాల భైరవ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈనేపథ్యంలో.. ప్రమోషనల్ కంటెంట్ పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్న మూవీ మేకర్స్ టీజర్ రాబోతున్నట్లు ప్రకటించారు. 'మోగ్లీ' సినిమాకు సంబంధించిన టీజర్ నవంబర్ 12న రాబోతుందని వెల్లడిస్తూ.. రోషన్ కనకాల ఇంటెన్స్ లుక్‌లో ఉన్న ఆసక్తికర పోస్టర్‌ను షేర్ చేశారు. ఇందులో ఆయన హనుమాన్ గద లాకెట్‌ను చూపిస్తూ క్యూరియాసిటీ పెంచుతున్నారు. "చూచి రమ్మనా.. కాల్చి వచ్చినా.. 'మోగ్లీ'టీజర్‌తో భావోద్వేగాలతో పాటు ఓ ఉప్పెనను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి" అనే క్యాప్షన్ జత చేశారు.

# గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

- విద్యార్థులకు బాత్రూమ్ లేక తీవ్ర ఇబ్బందులు
- షార్ట్ సర్క్యూట్‌కు కారణం అవుతున్న ఎస్సీ కాలనీలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను మరో చోటికి మార్చాలి
- సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.
- నెట్టెంపాడు గ్రామాన్ని సందర్శించిన ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.





గద్వాల నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చి విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే మరో ముగ్గురు టీచర్లను నియమించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమితి నాయకులతో కలిసి ఆయన నెట్టెంపాడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిది మంది ఉండాల్సి ఉండగా కేవలం నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారని దీంతో పేద విద్యార్థుల విద్యకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు సరిపోవడం లేదని ఆర్టీఈ చట్టం ప్రకారం ఎనిమిది మంది ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా కేవలం మూడు శాంక్షన్ పోస్టు ఉన్నాయని ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని వెంటనే మరో ముగ్గురు ఉపాధ్యాయులను నియమించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేయాల్సిన పనులను నిలుపుదల చేసి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని దీంతో విద్యార్థులకు బాత్రూమ్ లేక ఆరు బయటకు వెళ్ళి మూత్ర విసర్జన వెళుతున్నారని మండిపడ్డారు అలాగే విద్యార్థులకు వాష్ రూమ్ లకు తలుపులు లేవని గదుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. వంట గది లేక ఆఫీస్ రూమ్ లోనే వంట ఏర్పాటు చేశారని ఇంత ఘోరమైన పరిస్థితి పాఠశాలలో ఏర్పడిందని అన్నారు. గదుల కొరత ఏర్పడడంతో ఒక్క గదిలో మూడు తరగతులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని వెంటనే గదుల కొరతను తీర్చాలన్నారు. తాగునీటి సౌకర్యం లేక బయటి నుంచి తాగునీరు తెచ్చుకొని దాహం తీర్చుకుంటున్నామని విద్యార్థులు తెలుపగా పాఠశాల విద్యార్థుల సమస్యలపై త్వరలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలు ఇస్తున్నాయని అవేవీ అమలు చేయకుండా రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని ఆరోపించారు అలాగే ఎస్సీ కాలనీలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ తో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీని ద్వారా అనేకసార్లు మూగ జీవాలు మృతి చెంది దాదాపు 2లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని అధికారులు దీనిపై దృష్టి సారించాలన్నారు. వర్షాకాల సమయంలో చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు ఎర్త్ రావడం ద్వారా షార్ట్ సర్క్యూట్ వస్తుందని కాలనీవాసులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే ఎస్సీ కాలనీలో ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ను తొలగించి ఊరు బయటకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మండల ఉపాధ్యక్షులు అడవి అంజానేయులు,మునెప్ప,ఆంజనేయులు, మండల నాయకులు గుడిసె శివన్న, రమేష్, లక్ష్మన్న,మహానంది,నేతన్న, గోపాల్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతు చిత్తు తేమతో పత్తి కొనుగోలులో కొర్రీలు

- దళారులదే పెత్తనమంటూ రైతుల ఆవేదన



లక్షెట్టిపేట, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి అమ్ముకునే అవకాశం లేకపోవడంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నారు. తాము చస్తే గాని పత్తిని కొనుగోలు చేయరా? ఇక్కడే ఆత్మహత్య చేసుకోవాలా? అని తమ దయనీయ పరిస్థితిని పట్టించుకునే వారే లేరంటూ మండిపడుతున్నారు. వాతావరణ ఆకస్మిక మార్పుల వలన తేమ ఏర్పడితే దానికి అన్నదాతను బలి చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం పత్తికి ప్రకటించిన మద్ధతు ధర కాకపోయినా కనీస రేటు ఎందుకు ఇవ్వడం లేదని ఆక్రోశం వెళ్ళగక్కుతున్నారు.ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వర్షానికి తడిసిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని, తేమ శాతాన్ని బట్టి రైతులకు సరైన న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. కానీ సీసీఐ అధికారులు రైతులను అధిక తేమ పేరుతో వేధిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. గత కొన్నిరోజులుగా రైతులు మిల్లుకు తీసుకువచ్చిన పత్తిని అధిక తేమ పేరుతో తూకం వేయకపోవడంతో రోడ్డు పొడవునా పత్తి లోడ్ వాహనాలు బారులు తీరాయి. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన రైతులకు వ్యాన్ కిరాయి, వేచి ఉండే సమయం, కూలీని భరించడం తడిసిమోపెడు అవుతోంది. ఒకవైపు కొనుగోలు చేయకు మరో వైపు తమ నెంబర్ ఎప్పుడూ వస్తుందో తెలియక రైతన్నలు ఆకలి దప్పులతో మిల్లు వద్దనే పడిగాపులు కాస్తున్నారు.ఇదిలా ఉండగా తమ కంటే వెనుక వచ్చిన నెంబర్ లకు అధికారులు కాంటా చేస్తున్నారని, దళారుల ప్రమేయంతో ఇలా జరుగుతుందని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉంటే రూ. 8110 చొప్పున క్వింటాల్ కు చెల్లించాలి. ఒకవేళ తేమ శాతం 14 నుంచి 16 మధ్యలో ఉంటే అసలు సీసీఐ అధికారులు తమను పట్టించుకోవడం లేదని, ఒక వైపు వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ లు 12 కంటే తేమ శాతం ఎక్కువ ఉంటే కూడా కొనుగోలు చేయాలని చెప్పారని రైతులు అంటున్నారు. మంత్రి, కలెక్టర్ మాటలు ఆచరణలో ఎక్కడ కనిపించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు దళారుల వలన 13 నుంచి 16 శాతం తేమ ఉందని, పత్తిని కొనుగోలు చేయమని చెప్పడంతో రైతులు బయట ప్రైవేట్ వ్యక్తులకు రూ. 6000 నుంచి రూ. 6500 వరకు తప్పనిసరి పరిస్థితిలో అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులకు అండగా నిలువాల్సిన సీసీఐ అధికారులు తమను పట్టించుకోవడం లేదని, పైగా ప్రైవేట్ వ్యక్తుల పత్తి కొనుగోలుకు సహకరిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా కొందరు రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన వ్యక్తులు తెచ్చిన పత్తిని వెంటనే తూకం వేసి, సీసీఐ అధికారులు మిగతా రైతులను పడిగాపులు కాసేలా చేస్తున్నారని కొందరు రైతులు బాహాటంగా విమర్శిస్తున్నారు.తమకు చదువు రాకపోవడంతో తేమకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేయకుండానే సంతకం చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లు మీడియాకు తెలిపారు. కాగా,ఈ విషయమై మార్కెట్ కమిటీ కార్యదర్శి రాజేశ్వర్ ను వివరణ కోరగా, కేవలం కొనుగోలు కేంద్రం ఓపెనింగ్ రోజు మాత్రమే తేమ శాతం 12 కంటే ఎక్కువ ఉంటే కూడా కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.ఇప్పుడు అలా కొనుగోలు చేయలేమని వెల్లడించారు. రైతులు ఆరోపణల్లో నిజం లేదని కొట్టిపారేశారు.

## పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ఎఎఎం సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్.పుట్ట మహేందర్ .



నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ,ధర్మసాగర్ ముందు నల్ల రిబ్బన్లు ధరించి మధ్యాహ్నం లంచ్ అవర్ లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ముందట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు... ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పెద్ద పెండ్యాల వైద్యాధికారి డాక్టర్. పుట్ట.మహేందర్ రావు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమానగ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 2 నెలల వేతనాలు (సెప్టెంబర్ మరియు అక్టోబర్) వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు పస్తులు ఉంటూ కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల లాగానే వీరికి కూడా ప్రతినెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు , చెల్లించని పక్షాన ఈ నెల 17 నవంబర్ 2025 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం హైదరాబాద్ కోటి వద్ద మహాధర్నా చేస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము.. పల్లె దవాఖాన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద, మధ్య తరగతి చెందినవారు.

ప్రతి నెల 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడవని పరిస్థితి లేదు. గత 2 నెలలు గా జీతాలు అందకపోవటంతో ఉద్యోగులు పరిస్థితి దయానీయంగా ఉన్నది. ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టంగా ఉన్నది. ఇట్టి విషయమై గతంలో అనేక సందర్భాలు లో జిల్లా స్థాయి అధికారులకు వినతులు ఇవ్వటం జరిగింది. కాని నేటి వరకు కూడా జీతాలు అందలేదు.పై సమస్యలు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. కావున సహృదయముతో అలకించి మా సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోగలరని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఏ.ఎన్.ఎమ్. రజిత, ఆశా కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిగా ఆరిన పత్తిని కూడా కొనడం లేదు.

- తప్పని సత్తయ్య (లక్ష్మిపూర్)



లక్షెట్టిపేట, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): పత్తిని పూర్తిగా ఆరబెట్టుకొని తెచ్చిన కూడా తేమశాతం ఎక్కువగా వచ్చింది అంటూ మా పత్తిని కొనడం లేదు. ఎండిన పత్తిని కూడా తేమ పేరుతో వెనుకకు పంపిస్తున్నారని అన్నారు. కానీ దళారులు తెచ్చిన పత్తిని మాత్రం కొనుగోలు చేస్తూ, రైతులు తెచ్చిన పత్తిని తేమ పేరుతో వెనుకకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తేమ శాతాన్ని పరిశీలించి ఒకసారి 14, మరోసారి 15 అని చెప్పి మీ పత్తిని కొనుగోలు చేయమని రిటర్న్ పంపించడం జరుగుతుందని సంతకం పెట్టమని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీర్చుకొని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## జన్నారం మండల ఇన్చార్జి ఏఓ గా అంజిత్ కుమార్



జన్నారం, నవంబర్ 10(వుదయం విలేకరి) జన్నారం మండల ఇంచార్జ్ వ్యవసాయ శాఖ అధికారిగా గొర్ల అంజిత్ కుమార్ సోమవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.దండేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేస్తున్న ఆయనను జన్నారం ఏవోగా నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.ఇంతకాలం ఇక్కడ పని చేసిన మండల వ్యవసాయ శాఖ అధికారిణి సంగీత ఇన్ సర్వీస్ కింద పీజీ చదువుకోవడానికి రెండేళ్ల పాటు సెలవుపై వెళ్ళినందున ఆమె స్థానంలో దండేపల్లి ఏవో కు బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.కల్తీ, నకిలీ విత్తనాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఓ కు మండల ఏఈవోలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, నవంబర్ 10, (వుదయం ప్రతినిధి): 2025-26 సంవత్సరానికి గాను వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు సంక్షేమం కోసం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతుల సౌకర్యం కొరకు కంట్రోల్ రూమ్ నం.6303928682 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 1967, 1800 4250 0333 నెంబర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు అవసరమైన కొనుగోలు కేంద్రాల సమాచారం అందించడంతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం ఎఫ్ ఆర్ ఓ గా లక్ష్మీనారాయణ



జన్నారం, నవంబర్ 10(వుదయం విలేకరి): జన్నారం అటవీ రేంజ్ అధికారిగా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు.ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ మమత నుండి ఆయన బాధ్యతలను స్వీకరించారు.కేవలం ఒక నెల రోజులపాటు ఇంచార్జ్ ఎఫ్ ఆర్ ఓ గా మమత బాధ్యతలు నిర్వర్తించారు. లక్ష్మీనారాయణ గతంలో జన్నారం ఎఫ్ ఆర్ ఓ గా పనిచేసి సెలవుపై వెళ్లాడు. కాగా సోమవారం రోజున స్థానిక అటవీ రేంజి కార్యాలయంలో పూర్తి రేంజ్ అధికారి బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కలప రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణకు పలువురు అటవీ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



ఖానాపూర్, నవంబర్ 10(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం లోని పెంబి మండలంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేసి రోగుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సదుపాయాలు కల్పిస్తుందని రోగులకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉంటూ వైద్యం చేయాలన్నారు.ఆ తరవాత స్వయంగా ఎమ్మెల్యే బీపీ చెకప్ చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రయివేటు ఆసుపత్రి లకు ధీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ భూషణం,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూరారం సబ్‌స్టేషన్‌లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



లక్షెట్టిపేట, నవంబర్ 10 (వుదయం ప్రతినిధి): వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ అందించడానికి లక్షెట్టిపేట మండలంలోని సూరారం సబ్ స్టేషన్ లో అదనంగా 5ఎమ్‌ఏ పవర్ గల ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామని మంచిర్యాల ఎస్పీడీసీఎల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ జాడే ఉత్తమ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తక్కువ వోల్టేజీ తో వ్యవసాయ విద్యుత్ మోటార్లు కాలిపోకుండా ఉండడానికి అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామన్నారు. రైతులు ఆర్థికంగా నష్టపోకుండా, నాణ్యమైన విద్యుత్ అందేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఎం ఏ కైసర్, డిఈ బానోత్ రాజన్న, ఎం ఆర్ టి ఏ డి ఈ శరత్ కుమార్, లక్షెట్టిపేట ఏ డి ఈ ప్రభాకర్ రావు, అబ్దుల్ కలీం, ఏఈ గణేష్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ కు సౌత్ ఇండియా క్రాంతి పురస్కార అవార్డు




కర్నూలు నవంబర్ 10 వుదయం ప్రతినిధి :మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించిన "సౌత్ ఇండియా అవార్డ్స్ – క్రాంతి పురస్కార్ 2025'' (సీజన్%–%2) అవార్డు , విద్యా రంగంలో విశిష్ట సేవలందించినందుకు కర్నూలు బి– క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ అందుకున్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవం ఆదివారం నాడు హైదరాబాద్, నాంపల్లి లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. డాక్టర్ నాగస్వామి నాయక్ విద్యా విభాగంలో అనేక సంవత్సరాలుగా అంకితభావంతో సేవలు అందిస్తూ విద్యార్థుల్లో నైతిక, సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేసినందుకు గాను ఈ అవార్డు ను ఎం.ఎల్.సి. మధుసూదనాచారి, తెలంగాణ గ్రంథాలయ చైర్మన్ రియాజ్, తెలంగాణ ఐ.సి.సి. చైర్మన్ నల్ల బాలు, దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సురేష్ బాబు.



రాజుపాలెం,అక్టోబర్ 10 (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో గా సురేష్ బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో చెన్నూరు మండలం ఈఓపీఆర్డీ గా పనిచేస్తున్న ఈయన ప్రమోషన్ రావడంతో ఎంపీడీవో గా రాజుపాలెం మండలానికి బదిలీ అయ్యారు.అయితే ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రాజుపాలెం మండలానికి బదిలీ అయినప్పటికీ బద్వేలు తాలుక గోవవరం మండలంలో డిప్యూటైజేషన్ మీద పని చేస్తున్నానని,బద్వేలు తాలుక గోవవరం మండలంలో పనిచేయవలసిన రామనాథ రెడ్డి ప్రస్తుతం రాజుపాలెం మండలంలో డిప్యూటైజేషన్ పై పనిచేయడం జరుగుతుందని,ఏది ఏమైనా తాను ఉన్నాన్నాళ్ళు మండల అభివృద్ధికి పాటుపడుతానని ప్రస్తుత మూడో సురేష్ బాబు తెలిపారు.

## అవనిగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా బ్రౌన్ జయంతి



అవనిగడ్డ నవంబర్10 (వుదయం ప్రతినిధి):తెలుగు భాషా సాహిత్యాలు కొడిగట్టి పోకుండా చేతులు అడ్డుపెట్టి కాపాడిన మహానుభావుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బ్రౌన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రౌన్ చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రౌన్ స్ఫూర్తితో తెలుగు భాష పరిరక్షణకు తెలుగు వారంతా నడుము కట్టాలని పిలుపునిచ్చారు. 2009లో లండన్ లోని కెన్సాల్ గ్రీన్ స్మశాన వాటికలో ఉన్న బ్రౌన్ సమాధి దురావస్థ చూసి లండన్ తెలుగు సంఘం ద్వారా రూ.రెండు లక్షలు ఖర్చుపెట్టి పునరుద్ధరింప చేశామని బుద్ధప్రసాద్ తెలిపారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ద్వారా బ్రౌన్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేసిన వెంటనే అంగీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, మల్లాయిచిట్టూరు సర్పంచ్ ఆవుల రేవతి, టీసీ అధ్యక్షులు ఆవుల ధర్మ వెంకట నరసయ్య, రేపల్లె రవీంద్ర, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు, తోట శ్రీనివాసరావు, ఎనుముల నాగేశ్వరరావు, యర్రంశెట్టి సుబ్బారావు, సాహితీవేత్త గుడిసేవ విష్ణుప్రసాద్, మాజీ జడ్పిటిసి లోయ నాగ శ్రీనివాసరావు, కూటమి నాయకులు ఘంటసాల కన్నయ్య, బండే రాఘవ, సిద్దినేని అశోక్ నాయుడు, మండలి రామ్మోహనరావు, మెగావత్ గోపి, దామెర్ల సతీష్, అడపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్




కడప, నవంబర్ 10, (వుదయం ప్రతినిధి) వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 179 ఫిర్యాదులు పిజిఆర్ఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం. ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం.ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్. సుధాకర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మధుమల్లేశ్వర రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థి ఆత్మహత్య... తీవ్ర ఉద్రిక్తత..



కడప, నవంబర్ 10, (వుదయం ప్రతినిధి) కడప శ్రీ చైతన్య బాలికల స్కూల్ లో 9వ తరగతి బాలిక జస్వంతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థిని పులివెందుల వాసిగా సమాచారం.కడప రిమ్స్ మార్చురీ వద్ద ఉద్రికత పరిస్థితులు చోటు చేస్తున్నాయి. సోమవారం ఉదయం చైతన్య పాఠశాలలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్టు విషయం తెలిసిందే తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థి తల్లిదండ్రులు బంధువులు మార్చురీ నుంచి పాఠశాల వద్దకు ధర్నా చేసేందుకు మృతదేహాన్ని తరలించే ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు బంధువులకు వాగ్వివాదం చోటుచేసుకుంది. ఆందోళనగా పాఠశాల వద్దకు మృతదేహాన్ని తీసుకొని వెళ్తున్నారు.

## నేడు రాజకీయ వ్యవస్థను మార్చాలి అంటే రాజకీయ వ్యక్తులను మార్చుకోవాలి

- ప్రజా సమస్యలపై మాట్లాడని నాయకులు ఇప్పుడు వ్యక్తిగత ఆరోపణలకే పరిమితమయ్యారు
- ప్రొద్దుటూరు అభివృద్ధిని చంపేసి పాడే మోయడానికి సిద్ధమవుతున్న ఆ నలుగురు ు ఇర్ఫాన్ భాషా




ప్రొద్దుటూరు, నవంబర్ 10, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు పట్టణంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఎస్. ఇర్ఫాన్ భాషా విలేఖల సమావేశం నిర్వహించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల ఆరోపణలతో ప్రజల్లో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు.కొద్ది రోజులుగా పరస్పర ఆరోపణలు ఎక్కువైపోయాయని, ఆ నలుగురు నాయకులు ప్రొద్దుటూరు అభివృద్ధికి అడ్డుగా మారారని ఇర్ఫాన్ భాషా వ్యాఖ్యానించారు. గత 40 సంవత్సరాలుగా ఇద్దరు నాయకులు ఎమ్మెల్యేలు అయ్యారు. అయినా పట్టణంలో మౌలిక సదుపాయాలు అందలేదు, అని ఆయన విమర్శించారు.నాడు రాజశేఖర్ రెడ్డి హయాంలో కేటాయించిన నిధులు వెనక్కి వెళ్లిపోయాయని, జగన్ హయాంలో కూడా అభివృద్ధి ఆగిపోయిందని పేర్కొన్నారు. పట్టణంలో అవినీతి, అసాంఘిక కార్యకలాపాలు పెరగడం ఆందోళన కలిగించే అంశమని ఆయన అన్నారు."టిడ్కో, జగన్ అన్న కాలనీలు పూర్తిగా విఫలమయ్యాయి. ఈరోజు ఆ ప్రాంతాల్లో పరిస్థితి ఏంటో ప్రజలు ప్రశ్నిస్తున్నారు". కూరగాయల మార్కెట్, నూతన మంచి నీటి పైప్ లైన్, పారిశుధ్యం సంగతేంటి అని ఇర్ఫాన్ భాషా ప్రశించారు.జూదంపై మాట్లాడుతూ, "జూదం ఒక మహమ్మారి లాంటిది. దానిని అరికట్టే బాధ్యత పూర్తిగా పోలీసులదే. పోలీసులు ప్రజల కోసం పని చేయాలే తప్ప నాయకుల కోసం కాదు," అని ఆయన అన్నారు. జూదం నియంత్రణకు గేమింగ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని, జూదం అరికట్టేందుకు పోలీసులకు వినతిపత్రం ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.ప్రొద్దుటూరులోనే ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు ఎందుకు జరుగుతున్నాయి? రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో లేని పరిస్థితి ఇక్కడ ఎందుకు ఉంది? దీనిపై ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలి, అని ఆయన ప్రశ్నించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్వహించిన మున్సిపల్ ఎగ్జిబిషన్‌కు సంబంధించిన బకాయిలు ఇప్పటికీ మున్సిపాలిటీకి చెల్లించాల్సి ఉందని ఇర్ఫాన్ భాషా తెలిపారు. ఆ బకాయిలు 50 లక్షల రూపాయలకు పైగా ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో మున్సిపాలిటీ నిధులతో ఆ బకాయిలను తీర్చుకోవడం చాలా బాధాకరం, అని ఆయన అన్నారు.దీనిపై ఇప్పటికే మున్సిపల్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశానని, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఈ అంశంపై దీక్ష చేయడం ఆశాజనకమని అభిప్రాయపడ్డారు.

అయితే, "ప్రజా సమస్యలపై మాట్లాడని నాయకులు ఇప్పుడు వ్యక్తిగత ఆరోపణలకే పరిమితమయ్యారు," అని ఆయన విమర్శించారు. "అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారికి టికెట్ ఇవ్వబోమని ప్రకటించగల ధైర్యం ఎవరైనా పార్టీ నాయకుడికి ఉందా?" అని సవాలు విసిరారు."ప్రజలకు కావలసింది అభివృద్ధి, రాజకీయ కక్షలు కాదు, అని స్పష్టం చేశారు.ప్రొద్దుటూరులోని కొత్తపల్లి పంచాయతీతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. పట్టణ అభివృద్ధికి అన్ని పార్టీలు రాజకీయాలను పక్కనపెట్టి ముందుకు రావాలి," అని ఇర్ఫాన్ భాషా పిలుపునిచ్చారు.ఇద్దరు నాయకులు 40 ఏళ్లుగా ప్రొద్దుటూరును తమ రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకున్నారని, ప్రజల మౌలిక సదుపాయాలపై ఒక్క అడుగు ముందుకు వేయలేదని అన్నారు. ప్రొద్దుటూరులో రోడ్లు, డ్రైనేజ్, నీటి సమస్యలు, ఉద్యోగావకాశాలు వంటి అంశాలు అలాగే ఉన్నాయని విమర్శించారు.ప్రజలు అభివృద్ధి కోరుతున్న ఈ సమయంలో, ఇద్దరు నేతలు ఆరోపణలు%–%ప్రత్యారోపణలతో సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. "ప్రజలతో మమేకమై పనిచేయాలి కానీ, వ్యక్తిగత లావాదేవీలపై రాజకీయాలు చేయడం సరికాదు" అని వ్యాఖ్యానించారు.ప్రొద్దుటూరు పట్టణంలో పెరుగుతున్న జూదం, మద్యం వ్యసనాలపై ప్రజల్లో ఆందోళన నెలకొన్నదని, ఈ అసాంఘిక కార్యక్రమాలను అరికట్టాలని పోలీసులకు వినతిపత్రం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఎగ్జిబిషన్ నిధులపై అవకతవకల ఆరోపణలు చేసి దీక్షలు చేపట్టడం రాజకీయ ప్రదర్శన కాదా అని ప్రశ్నించారు. ఈ నిధులు ప్రజా సొమ్ము కాబట్టి పారదర్శకతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.ప్రొద్దుటూరును అవినీతి, అసాంఘిక కార్యక్రమాల బాటలో నడిపే వారిని ప్రజలు క్షమించరు. మన ప్రొద్దుటూరును మనమే అభివృద్ధి చేసుకోవాలి. మనకోసం ఎవరు రారు. ప్రొద్దుటూరును మార్చుకోవాలంటే 40 సంవత్సరాల నుండి పరిపాలిస్తున్న నాయకులను మార్చాలసిన అవసరం ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేసారు ఇర్ఫాన్ బాషా.

## స్టోరేజ్ గోడౌన్లు సిద్ధం చేసుకోవాలి రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమీక్ష సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్




అమరావతి నవంబర్ 10 వుదయం ప్రతినిధి2025 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు అనంతరంసీఎంఆర్ సీఎంఆర్ రైస్ నిల్వ కోసం అవసరమైన స్టోరేజ్ గోడౌన్ల ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు.సచివాలయం రెండో బ్లాక్‌లోని సివిల్ సప్లైస్ మంత్రి ఛాంబరులో ఈరోజు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షన రైస్ మిల్లర్స్ ప్రతినిధుల సమావేశం జరిగింది.గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంతో పాటు ధాన్యం కొనుగోలులో చరిత్ర సృష్టించిందన్నారు. ఈ సీజన్‌లో పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 14 లక్షల మెట్రిక్ టన్నులు %ఎతీ% రైస్ నిల్వ కోసం గోడౌన్లను సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.డ్రైయర్లు సౌకర్యాలు ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా ఉండేలా కెమెరాలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇందుకు సుమారు 35 బ్యాంకులు సేవలు తెలిపారు.సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు, పాల్గొన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై సెక్రటరీ సౌరభ్ గౌర్, , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ సూరిబాబు, నాయకులు సత్యనారాయణరాజు, వీరయ్య, లలిత శ్రీనివాస్, పట్టాభి శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారులు ఉన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



మైదుకూరు, నవంబర్ 10, (వుదయం ప్రతినిధి)మైదుకూరు మండలం జీవి సత్రం హైవే రోడ్డు పైన ఆదివారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందారు. ఇద్దరు యువకులు కడపకు చెందిన సంజయ్, సంతోష్ అని స్థానికులు గుర్తించారు. మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## మద్యం మత్తులో యువకుడు హల్ చల్..



జమ్మలమడుగు, నవంబర్ 10, (వుదయం ప్రతినిధి) జమ్మలమడుగు పట్టణంలో ఆదివారం రాత్రి ప్రధాన రహదారిలో ఓ యువకుడు ఫుల్లుగా మద్యం తాగి నడిరోడ్డుపై హల్చల్ చేశాడు. అరగంట పాటు వాహనాలకు అడ్డంగా పడిపోయాడు దీంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అక్కడే ఉన్న కొంతమంది యువకులు అతడిని పక్కకు తీసుకెళ్లడంతో ట్రాఫిక్ క్లియర్ అయింది. యువత మద్యం మత్తులో ఇలా భవిష్యత్తును పాడు చేసుకోవడం చాలా దురదృష్టమని ప్రజలు పెదవి విసరుతున్నారు.

## కడప అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్న ఇద్దరు సినీ నటులు



కడప, నవంబర్ 10, (వుదయం ప్రతినిధి) కడప అమీన్ పీర్ దర్గాను ఇద్దరు సినీ నటులు ఆదివారం రాత్రి దర్శించుకున్నారు. దర్గాకు విచ్చేసిన సినీ నటులు సుమన్, సినీ కమెడియన్ అలీ కు ఘనంగా స్వాగతం పలికిన దర్గా నిర్వాహకులు. అంతేకాకుండా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ఇద్దరు సినీ నటులు సినీ నటుడు సుమన్, సినీ కామెడీయన్ అలీ దర్గా ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వారితోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేయించుకున్నారు.

## కనీసం డీఈవో వచ్చిన స్పందించరా

### కడప డిఈఓ అయితే మాకేంటి... పాఠశాల నిర్లక్ష్యం



కడప, నవంబర్ 10, (వుదయం ప్రతినిధి) కడప జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ కి ఘోర పరాభవం ఎదురైంది. సోమవారం ఉదయం చైతన్య పాఠశాలలో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే...పాఠశాల వద్దకు విచారించేందుకు చేరుకున్న డీఈఓ కు కనీసం గౌరవం ఇవ్వకుండా అరగంట పాటు గేటు కూడా తెరవలేదు. సహనం కోల్పోయిన ఆయన పాఠశాల ప్రిన్సిపాల్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం డీఈవో వచ్చిన స్పందించరా... ఇక్కడే మీ తీరు ఏంటో అర్థం అవుతుందంటూ మండిపడ్డారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.